స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

• హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ

2 లో..


| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 126 | గురువారం, సెప్టెంబర్ 24, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 126 | THURSDAY, SEPTEMBER 24, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## తెలంగాణకు నీరు విడుదలకు

# కర్ణాటక గ్రీన్‌సిగ్నల్

• విడతలవారీగా 3 టీఎంసీలను ఇవ్వడానికి హామీ • పది రోజుల పాటు ఆన్–ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలకు ఓకే చెప్పిన కర్నాటక • కర్ణాటక సీఎం డీకే శివకుమార్, ఇరిగేషన్ అధికారులతో పాలమూరు ప్రజాప్రతినిధుల భేటీలో నిర్ణయం • డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు • కర్నాటక సానుకూల నిర్ణయంతో జూరాల కాల్వలకు సాగునీరు విడుదల • సంతోషం వ్యక్తం చేసిన అన్నదాతలు • రేపు మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం



హైదరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):

ఎల్‌నినోతో ఏర్పడిన నీటిఎద్దడితో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన బాటపట్టిన జూరాల ఆయకట్టు రైతులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి శుభవార్త అందింది. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధుల చర్చలతో నీటివిడుదలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదల చేయాలని సీఎం డీకే శివకుమార్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక సర్కార్ సానుకూల స్పందనతో జూరాల కాల్వలకు అధికారులు సాగునీటిని విడుదల చేశారు. జూరాల ఆయకట్టు రైతులు, ఆందోళనలు, రాస్తారోకోలతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితానిచ్చాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కీలకమైన జూరాల మిగతా 2లో..



## ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు

# ప్రతిష్మాత్మకంగా చేపట్టాలి



• రాష్ట్ర ఆర్థిక ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చే చారిత్రక ఘట్టం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క • డిసెంబరు 7 నుంచి 9 వరకు ప్రపంచ పెట్టుబడుల సదస్సు

హైదరాబాద్, సెప్టెంబరు 23 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణకు భారీగా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో డిసెంబరు 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026' ఏర్పాట్లను ప్రతిష్మాత్మకంగా చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్ర భవిష్యత్తు, ఆర్థిక ప్రగతిని కొత్త శిఖరాలకు చేర్చే ఈ చారిత్రక ఘట్టంలో అధికారులు స్ఫూర్తితో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సదస్సు ఏర్పాట్లు, ప్రచారం, దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోల నిర్వహణపై సమావేశంలో కార్యాచరణను ఖరారు చేశారు.

### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ

ప్రజా ప్రభుత్వం మిగతా 2లో..



## దశాబ్దాల సాగునీటి కల సాకారం

• మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):

అశ్వాపురం మండలం మారెళ్లపాడులో ఎత్తిపోతల పథకాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎల్‌నినో వంటి ప్రతికూల ప్రకృతి పరిస్థితులు ఉన్నప్పటికీ భద్రాద్రి రాములవారి ఆశీస్సులతో సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్ద మనసుతో నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా మిగతా 2లో..

# బీఆర్ఎస్‌ది దోపిడీ పాలన..

# కాంగ్రెస్‌ది సంక్షేమ పాలన!

• రీడిజైన్ల పేరుతో వేల కోట్ల ప్రజాధనం దోచుకున్నారు • మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి • మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం • పులుసుబొంత ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 23 (వార్తా వేదిక సూర్య):

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల రీడిజైన్ల పేరుతో తెలంగాణ ప్రజల సొమ్మును వేల కోట్ల రూపాయల మేర దోచుకున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుతం తుమ్మల చెరువు నుంచి 4,300 ఎకరాలకు సాగునీరు అందుతున్నదని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అశ్వాపురం మండలంలోని అన్ని ప్రాంతాలకు కలిపి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా



చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి మేరకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పులుసుబొంత ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ఇందుకోసం అవసరమైన భూసేకరణ, అటవీ అనుమతుల ప్రక్రియను చేపడతామని తెలిపారు.

### రీడిజైన్ల పేరుతో నిధుల దుర్వినియోగం

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో ఉమ్మడి జిల్లాలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిగాయని పొంగులేటి పేర్కొన్నారు. అయితే గత బీఆర్ఎస్ పాలకులు స్వలాభం కోసం రీడిజైన్ల పేరుతో ప్రాజెక్టులను మార్చారని, సీతారామ ప్రాజెక్టును కూడా తమ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మారెళ్లపాడు ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సాగునీటి ప్రాజెక్టులను మిగతా 2లో..



## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు సూచనవ్వాలి

• సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ఇంజనీర్ల పాత్ర కీలకం • మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2 లో..



## ఇంటి వద్దకే 'మీసేవ' సేవలు

• ప్రత్యేక చొరవతో డోర్ డెలివరీ సేవలకు శ్రీకారం సర్వీస్‌ను ప్రారంభించిన రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):

ప్రజలకు ప్రభుత్వ పౌర సేవలను మరింత చేరువ చేసేందుకు 'మీ సేవ' డోర్ డెలివరీ సేవలు ప్రారంభమయ్యాయి. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో బుధవారం ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. ప్రజలు 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా లేదా మీ సేవ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి. బుకింగ్ పూర్తయిన అనంతరం మీ సేవ ఎగ్జిక్యూటివ్ నేరుగా దరఖాస్తుదారుల ఇంటి వద్దకు చేరుకుని మిగతా 2లో..

# కరెంట్ సంక్షోభానికి కారణమెవరు?

• విద్యుత్ రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వ మిస్‌మేనేజ్‌మెంట్ • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ • బొగ్గు కొరత, ప్లాంట్ల మూతపై నేడు ఆరు బీఆర్ఎస్ బృందాల క్షేత్రస్థాయి పరిశీలన



హైదరాబాద్, సెప్టెంబరు 23 (వార్తా వేదిక సూర్య):

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యం, విద్యుత్ రంగంలో మిస్‌మేనేజ్‌మెంట్, సింగరేణి–జెన్‌కో మధ్య ఆర్థిక వ్యవహారాల్లో గందరగోళమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న సమయంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు కొరతతో ఉత్పత్తి తగ్గుతున్నదని, జల విద్యుత్ కేంద్రాలు సైతం నీటి లభ్యత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. సమస్యపై వాస్తవాలను తెలుసుకునేందుకు గురువారం ఆరు బీఆర్ఎస్ బృందాలు రాష్ట్రంలోని థర్మల్ పవర్ ప్లాంట్లు, సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. తెలంగాణభవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. విద్యుత్ తెలంగాణ ప్రజలకు విలాస వస్తువు కాదని, జీవనరేఖ అని అన్నారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, ఐటీ రంగం, గృహ అవసరాలకు విద్యుత్ అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యపైనే తెలంగాణ మలి దశ ఉద్యమానికి పునాది పడిందని గుర్తుచేశారు.

### 7,778 నుంచి 19,472 మెగావాట్లకు పెంచాం

తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 7,778 మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దాన్ని 19,472 మెగావాట్లకు పెంచామని కేటీఆర్ తెలిపారు. విద్యుత్ రంగంలో దాదాపు మిగతా 2లో..



## రిమ్స్‌లో చిన్నారుల మృతి.. ప్రభుత్వ హత్యలే

• బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చిన్నారుల మృతి ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే జరిగాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బాధిత కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలోని శిశు సంరక్షణ విభాగాన్ని పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. రిమ్స్‌లో జరిగిన ఘటన హృదయవిదారకమని, రోజుల వయసు కూడా నిండని ఐదుగురు మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 126 | గురువారం 24 సెప్టెంబర్, 2026

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు సూచనలు ఇవ్వాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్‌లో "ఎల్‌నినో ప్రభావం–సాగునీటి రంగం, వ్యవసాయం" అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండకు చెందిన ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి మంత్రి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డు గ్రహీతలు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ చంద్రమౌళి, జాతీయ భవనాల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీపతి నరసింహారెడ్డిని సన్మానించి అవార్డులు అందజేశారు. కోటిరెడ్డి తన నియోజకవర్గంలోని తిప్పర్తి మండలానికి చెందినవారని, తిప్పర్తి వెళ్లినప్పుడల్లా ఆయన గుర్తుకొస్తారని మంత్రి తెలిపారు. కోటిరెడ్డి మాదిరిగానే ఆలోచించే వ్యక్తి రిటైర్డ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి అని, ఆయన నిజాయితీకి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. బ్రాహ్మణ వెల్లెంల ఎత్తిపోతల పథకం నీటిని చూసినప్పుడు శ్యామ్ ప్రసాద్‌రెడ్డి గుర్తుకొస్తారని అన్నారు.

**ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తికి కృషి**

ఇంజనీర్లు లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని, వ్యవసాయ రంగంలో వారి పాత్ర అత్యంత కీలకమని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కరువు పరిస్థితులను అధిగమించేందుకు ఇంజనీర్లు తమ సూచనలు అందించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టును వైఎస్ఆర్ హయాంలో పట్టుబట్టి సాధించానని మంత్రి చెప్పారు. సొరంగం పూర్తయితే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు గురుత్వాకర్షణ ఆధారంగా రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. సొరంగం పూర్తి చేయడంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని, చీఫ్ ఇంజనీర్‌గా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.

**గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం**

ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో మంచి పేరు సంపాదించేందుకు కృషి చేయాలని కోమటిరెడ్డి సూచించారు. రోడ్లు, భవనాల శాఖ, సీతక్క ఆధ్వర్యంలోని పంచాయతీరాజ్ శాఖల ద్వారా తొలిదశలో రూ.20 వేల కోట్లతో హెచ్ఏఎం రహదారుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ రహదారులు నిర్మించడంతో పాటు గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండలం నుంచి జిల్లా కేంద్రానికి మెరుగైన అనుసంధానం కల్పిస్తామని చెప్పారు. సింగిల్ లేన్ రహదారులను డబుల్ రోడ్లు, నాలుగు వరుసల రహదారులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సైంటిస్ట్ మురళి, ఎఫ్ఐఈ చైర్మన్ ప్రొఫెసర్ రమణ నాయక్, కార్యదర్శులు వెంకటేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు నీరు విడుదలకు
# కర్ణాటక ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

జలాశయం కింద కృష్ణా జలాలను విడుదల చేయాలని రాష్ట్ర మంత్రుల బృందం విజ్ఞప్తికి కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మరోసారి భేటీ అయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నీటి ఎద్దడిపై వివరించి నారాయణపూర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరారు. మంత్రుల విజ్ఞప్తికి శివకుమార్ అంగీకరించారు. నారాయణపూర్ నుంచి జూరాలకు విడతల వారీగా 3 టీఎంసీల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఈ నెల 14న జూరాల ఆయకట్టు కింద ఉన్న కుడి, ఎడమ కాలువలకు అధికారులు సాగునీటిని నిలిపేశారు. దీంతో సాగునీటిని వెంటనే విడుదల చేయాలంటూ రైతులు.. గత వారం నుంచి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. అన్నదాతలకు మద్దతుగా ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కూడా ఆందోళనలు చేపట్టాయి. ఈ పరిణామాల మధ్య కర్ణాటక సర్కార్‌తో చర్చలు ఫలించి నీటి విడుదలకు మార్గం సుగమమైంది. పది రోజుల పాటు ఆన్–ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేస్తూ జూరాలకు నీరు అందిస్తామని డీకే హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జూరాలకు నీటి విడుదలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కర్ణాటక జలవనరుల శాఖ మంత్రి ఎన్.చలువరాయస్వామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.షాలిని రాజనీష్‌లతో మాట్లాడిన సీఎం అధికారులను ఆదేశించినట్లు మంత్రులు తెలిపారు. తెలంగాణ రైతుల పట్ల సానుకూలంగా స్పందించిన కర్ణాటక ముఖ్యమంత్రికి, మంత్రికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో జూరాలకు స్వల్పంగా వరద పెరిగిందని అధికారులు తెలిపారు. సాగునీటి విడుదలను పునరుద్ధరించినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**డీకేకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు**

మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి కర్ణాటక సీఎంకు ఫోన్ చేసి జూరాల దిగువన ఉన్న అవసరాలను వివరించారు. నీటి నిల్వలు తగ్గిపోయిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఎగువన ఉన్న ఆలమట్టి, నారా యణపూర్‌ల నుంచి నీటి విడుదలకు ఉన్న అవకా శాలపై చర్చించారు. రాష్ట్రం నుంచి మంత్రుల బృం దాన్ని పంపుతున్నట్లు డీకేకు వివరించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా డీకేతో మాట్లాడారు. ఈ పరిణామాల నడుమ మంగళవారం బెంగళూరు వెళ్లిన మంత్రుల బృందం నీటివిడుదలపై కర్ణాటక సీఎంకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మరోసారి భేటీ అవుదామని డీకే సూచనతో మళ్లీ జరిగిన సమావేశంలో సానుకూల నిర్ణయం వెలువడింది. పాలమూరు రైతుల కోసం నీటి విడుదలకు అంగీకరించిన డీకే శివకుమార్‌కు తెలంగాణ ప్రజల తరపున రేవంత్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య స్నేహభావానికి ఇది చక్కటి నిదర్శన మని పేర్కొన్నారు.

**రేపు మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సాగునీటి శాఖ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రులు తెలిపారు. జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిలసాగర్ ప్రాజెక్టుల నుంచి సాగు, తాగునీటి అవసరాలకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే అంశంపై సమావేశంలో చర్చిస్తామని వెల్లడించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసం సహకరిస్తున్న కర్ణాటక సీఎం డీకే శివకుమార్, మంత్రి ఎన్. చలువరాయస్వామి, మాజీ మంత్రి ఎన్.ఎస్. బోసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. షాలిని రాజనీష్, ఇతర అధికారులకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

# కరెంట్ సంక్షోభానికి కారణమెవరు?

(మొదటి పేజీ తరువాయి)

రూ.లక్ష కోట్లు పెట్టుబడి పెట్టామని, 400 కేవీ సబ్‌స్టేషన్లను 6 నుంచి 28కు, 220 కేవీ సబ్‌స్టేషన్లను 51 నుంచి 103కు పెంచామని వివరించారు. దాదాపు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ గతంలో సుమారు 91 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్‌తో పనిచేసేదని, ప్రస్తుతం అదే సంస్థ విద్యుత్ వ్యవస్థ ఇబ్బందుల్లోకి వెళ్లిందని కేటీఆర్ ఆరోపించారు.

**రైతులకు ఆరు గంటలే కరెంటంటూ ఆరోపణ**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులకు ఆరు గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. సబ్‌స్టేషన్ల వద్ద రైతుల ధర్నాలు, రాస్తారోకోలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యుత్ కోతల ప్రభావం వ్యవసాయానికే పరిమితం కాలేదని, పరిశ్రమలు సైతం జనరేటర్లపై ఆధారపడుతున్నాయన్నారు. కొంతమంది పారిశ్రామికవేత్తలు తమ విద్యుత్ అవసరాల్లో సుమారు 30 శాతం జనరేటర్ల ద్వారా సమకూర్చుకుంటున్నట్లు చెప్పారని, దీనివల్ల నిర్వహణ వ్యయం పెరుగుతున్నదని పేర్కొన్నారు.

**ప్లాంట్లలో ఉత్పత్తి ఎందుకు తగ్గింది?**

విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న సమయంలో ఉత్పత్తి కేంద్రాలు నిలిచిపోవడంపై కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. 4,000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో సుమారు 400 మెగావాట్లే ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 270 మెగావాట్ల సామర్థ్యం ఉన్న యూనిట్ నిలిచిపోయిందన్నారు. జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ 1,200 మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉండగా.. సుమారు 544 మెగావాట్ల స్థాయిలోనే ఉత్పత్తి జరుగుతున్నదని చెప్పారు. బొగ్గు కొరత కారణంగా పలు థర్మల్ యూనిట్లలో ఉత్పత్తి ప్రభావితమైందని ఆరోపించారు.

**'ఎల్‌నినో కాదు.. ఎల్ కాంగో'**

విద్యుత్ సంక్షోభానికి ఎల్‌నినో ప్రభావమే కారణమన్న ప్రభుత్వ వివరణను కేటీఆర్ తిరస్కరించారు. 'ఎల్‌నినో కాదు.. ఎల్ కాంగో' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం, అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ డిమాండ్ పెరుగుదల, జల విద్యుత్ ఉత్పత్తి తగ్గడం వంటి అంశాలు విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి పెంచుతున్నట్లు ఇతర నివేదికలు పేర్కొంటున్నాయని సమాచారం. సింగరేణి ఒడిశాలోని నైనీ గనుల నుంచి యాదాద్రికి బొగ్గు సరఫరాను పెంచే చర్యలు చేపట్టినట్లు కూడా నివేదికలు వెల్లడిస్తున్నాయి.

**సింగరేణి వ్యవహారాలపై ఆరోపణలు**

సింగరేణి నుంచి జెన్‌కోకు నాణ్యమైన బొగ్గు సరఫరా కావాల్సి ఉండగా.. తక్కువ నాణ్యత కలిగిన జి–13, జి–14 గ్రేడ్ బొగ్గు అందిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. నాసిరకం బొగ్గు వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తగ్గి రూ.2,900 కోట్ల ప్రజాధనం నష్టపోయిందని పేర్కొన్నారు. సింగరేణి నుంచి 40లక్షల టన్నుల బొగ్గు మాయమైందని, సుమారు రూ.1,600 కోట్ల అక్రమాలు జరిగాయన్న తమ పార్టీ ఆరోపణలను ఆయన పునరుద్ఘాటించారు. సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.52వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ఆరోపించారు. బొగ్గు ఉత్పత్తి, సరఫరా, ఆర్థిక వ్యవహారాలు, విద్యుత్ ప్లాంట్ల నిర్వహణపై ప్రభుత్వం సమగ్ర దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో వనరులు, ఆర్థిక వ్యవహారాలు, సహజ వనరుల నిర్వహణలో తీవ్ర వైఫల్యాలు ఉన్నాయని కేటీఆర్ విమర్శించారు. సైట్ విజిట్ ధ్రువపత్రాలు, సౌర విద్యుత్ టెండర్లలో అవకతవకలు జరుగుతున్నాయని తమ పార్టీ ఆధారాలతో వెల్లడించిందని తెలిపారు.

**ఆరు బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన**

విద్యుత్ రంగంపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు సేకరించేందుకు ఆరు బీఆర్ఎస్ బృందాలను పంపుతున్నట్లు కేటీఆర్ ప్రకటించారు.

**యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో.

**కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్:** ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు ఆధ్వర్యంలో.

**భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్, మణుగూరు:** మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నేతృత్వంలో.

**కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, భూపాలపల్లి:** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులతో.

**సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, జైపూర్:** ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దివాకర్ రావు తదితరులతో.

**సింగరేణి ప్రధాన కార్యాలయం, హైదరాబాద్:** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే వివేకానందగౌడ్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, శంభీపూర్ రాజు తదితరులతో.

బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, ప్లాంట్లకు సరఫరా, విద్యుత్ ఉత్పత్తి, యూనిట్ల నిలిపివేతకు కారణాలు, సింగరేణి–జెన్‌కో బకాయిల పరిస్థితిని బృందాలు పరిశీలిస్తాయని కేటీఆర్ తెలిపారు. బృందాల నివేదికల అనంతరం పార్టీ తరపున తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందించి, పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):

విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం హుస్నాబాద్ శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి కళాశాల, వసతి గృహాల్లోని సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను స్వయంగా నమోదు చేసుకున్న మంత్రి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. సిబ్బంది లో ఒకరు ప్రతిరోజూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి భోజనం, వసతులపై వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశించారు. బాలుర వసతి గృహంలో ని మరుగుదొడ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు, మంచి ఆహారం, రవాణా సౌకర్యాలు కల్పించడం తన బాధ్యత అన్నారు. బస్సు, రవాణా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రంథాలయ సమస్యను పరిష్కరించేందుకు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి చొరవ తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు క్రీడా సామగ్రి అందిస్తామని, సమీపంలోని స్టేడియాన్ని వినియోగించుకుని క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు, సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యాపకులకు మంత్రి సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వ్యక్తిగత క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, శాంతిభద్రతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కళాశాలలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందిస్తామని మంత్రి ప్రకటించారు. సైకిళ్లు లేని విద్యార్థులకు సైకిళ్లు అందించే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రాంగణ నియామకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల రిటైర్డ్ ప్రొఫెసర్లతో ప్రేరణాత్మక తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో విద్యార్థులను ఉన్నత విద్య కోసం కళాశాలలకు పంపించారని మంత్రి గుర్తుచేశారు.

## ఖైరతాబాద్ గణేశ్ వద్ద భక్తుల రద్దీ..

రాత్రి 12 తర్వాత దర్శనం నిలిపివేత

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఖైరతాబాద్ బడా గణేశ్ దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. గణేశ్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాత్రి 12గంటల నుంచి ఖైరతాబాద్ మహాగణపతి దర్శనాన్ని నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం బడా గణేశ్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలకు ఏర్పాట్లు ప్రారంభం కానున్నాయి. మహా గణపతి విగ్రహాన్ని తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఏపీ నుంచి భారీ టస్కర్ ఖైరతాబాద్‌కు చేరుకుంది. సుమారు 50టన్నుల బరువున్న బడా గణేశ్ విగ్రహాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరలించేందుకు అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. శోభాయాత్ర జరిగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రద్దీ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు.

# ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రెండో ప్రపంచ సదస్సు ఇదని భట్టి విక్రమార్క తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో ఈ సదస్సు కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సదస్సు నిర్వహణ పర్యవేక్షణకు దాదాపు పది ప్రత్యేక అధికారుల కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కమిటీకి సీనియర్ అధికారి నేతృత్వం వహిస్తారని, అధికారుల కమిటీలతో పాటు ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లను ఏర్పాటు చేసి సంబంధిత మంత్రులను చైర్‌పర్సన్లుగా నియమించినట్లు వివరించారు. ప్రతి కమిటీకి కన్వీనర్లను నియమించామని, వారు మంత్రులను కలిసి వెంటనే బాధ్యతలు స్వీకరించి పనులు ప్రారంభించాలని సూచించారు. పనుల రూపకల్పన, బడ్జెట్ అంచనాలు, ఆమోదాల ప్రక్రియలో ఎలాంటి జాప్యం ఉండకూడదని భట్టి స్పష్టం చేశారు. అన్ని విభాగాల మధ్య సమన్వయంతో ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.

**విస్తృత ప్రచారం.. రోడ్‌షోలకు కార్యాచరణ**

గ్లోబల్ సమ్మిట్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు ముద్రిత, ఎలక్ట్రానిక్, డిజిటల్, సామాజిక మాధ్యమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సదస్సుకు సంబంధించిన వార్తలు ప్రతిరోజూ ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార ప్రణాళిక రూపొందించాలని, అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్న దేశాలు, నగరాలు, రంగాలను గుర్తించి దేశీయ, అంతర్జాతీయ రోడ్‌షోలకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయా దేశాల్లో పెట్టుబడులకు అనుకూలమైన రంగాలను అధ్యయనం చేసి, ఆ వివరాలను మంత్రిమండలి ఉపసంఘానికి సమర్పించాలని సూచించారు. అనంతరం రోడ్‌షోల నిర్వహణను ప్రారంభించాలని తెలిపారు.

**వార్‌రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ**

అధికారులు తమ బృందాలతో వెంటనే సమావేశమై వార్‌రూమ్ ద్వారా ఏర్పాట్లను పర్యవేక్షించాలని భట్టి విక్రమార్క సూచించారు. ప్రతిరోజూ సాయంత్రం పనుల పురోగతిని సమీక్షించిన తర్వాతే రోజువారీ బాధ్యతలను ముగించాలని ఆదేశించారు. ప్రతినిధుల స్పందనను బట్టి ప్రస్తుతం ప్రతిపాదించిన నాలుగు సభా ప్రాంగణాలను అవసరమైతే ఆరు లేదా ఎనిమిదికి పెంచేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. గతంలో కుదిరిన అవగాహన ఒప్పందాలను సమీక్షించి, వాటి అమలు పురోగతిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సదస్సు ఏర్పాట్లను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా తెలంగాణకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే ఆస్తిగా తీర్చిదిద్దాలని, రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి, ఆర్థిక వికాసంలో ప్రతి అధికారి భాగస్వామి కావాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.

## రిమ్స్‌లో చిన్నారుల మృతి.. ప్రభుత్వ హత్యలే

(మొదటి పేజీ తరువాయి)

పసికందులు మృతి చెందారని కవిత పేర్కొన్నారు. ఇది ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన ప్రమాదం కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. గతేడాది 204 మంది, అంతకుముందు ఏడాది 174 మంది చిన్నారులు మృతి చెందినట్లు పేర్కొంటూ, ఆసుపత్రి పరిస్థితులపై ప్రభుత్వం సమగ్రంగా సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ ప్రాంతాల నుంచి ఆసుపత్రికి చేరుకునేందుకు సరైన రహదారులు లేవని, వైద్యులు, నర్సులు, పారిశుద్ధ్య సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని కవిత ఆరోపించారు. 150 మంది వైద్యులు ఉండాల్సిన చోట సగం మంది కూడా లేరని, నర్సులు సగం మంది మాత్రమే ఉన్నారని, పారిశుద్ధ్య సిబ్బంది 20 శాతం మేర ఉన్నారన్నారు. ఆసుపత్రిలోని 150 ఏసీల నిర్వహణకు ఒక్క మెకానిక్ కూడా లేరని, ముగ్గురు ఎలక్ట్రీషియన్లు మాత్రమే ఉన్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఆసుపత్రికి సుమారు రూ.500 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని కవిత అన్నారు. సిబ్బంది, రోగుల తప్పిదం లేకుండానే ఈ ఘటన జరిగిందని, ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కనీస సాయం కూడా అందించలేదని విమర్శించారు.

**ముఖ్యమంత్రి స్పందించాలి**

ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నానని ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని కవిత ప్రస్తావించారు. ఐదుగురు చిన్నారులు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి స్వయంగా స్పందించి పరిస్థితిని పరిశీలించాలని కోరారు. ఆరోగ్యశాఖ మంత్రి ఆసుపత్రికి వచ్చి తగిన సమీక్ష నిర్వహించకుండా వెళ్లిపోయారని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమగ్ర ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పైకప్పు కూలిన ఘటన, నాగర్‌కర్నూల్‌లో ఎలుకల కారణంగా ఈసీజీ పరికరం పనిచేయని ఘటనలను ప్రస్తావించారు. ఆరోగ్య రంగానికి బడ్జెట్‌లో 10 శాతం కేటాయిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఐదు శాతం మాత్రమే కేటాయిస్తోందని ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లాలో శిశువులు, గర్భిణుల మరణాలు, వైద్య ఆరోగ్య సేవలపై తమ పార్టీ తరపున ప్రత్యేక అధ్యయన కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కవిత తెలిపారు. కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి పరిష్కారాలపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని చెప్పారు.

**నెల రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి**

ఆసుపత్రి పెండింగ్ బిల్లులను నెల రోజుల్లో చెల్లించాలని, ఆదివాసీ ప్రాంతాలకు రహదారులు నిర్మించాలని కవిత డిమాండ్ చేశారు. ఎస్టీల కోసం కేటాయిస్తున్న నిధులపై ప్రభుత్వం లెక్కలు వెల్లడించాలని కోరారు. నెల రోజుల్లోగా చర్యలు తీసుకోకపోతే ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసీలతో కలిసి ఆదిలాబాద్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తమ పార్టీ ఉచిత విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇస్తుందని, ఈ అంశంలో రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తామని కవిత పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## దశాబ్దాల సాగునీటి కల సాకారం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది నియోజకవర్గాలకు గోదావరి జలాలు అందిస్తామని మంత్రి తెలిపారు. ఇల్లందు నియోజకవర్గానికి సీతారామ ప్రాజెక్టు నీటిని అందించడంతో పాటు జూలూరుపాడు సొరంగాన్ని పూర్తి చేసి పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకెళ్తామన్నారు. యాతాలకుంట సొరంగం పూర్తిచేసి సత్తుపల్లి ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు నీటిని అందిస్తామని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురవక భూగర్భ జలాలు తగ్గిపోయాయని, ఈ పరిస్థితుల్లో సీతారామ ప్రాజెక్టు సాగు చేసిన పంటలకు భరోసాగా నిలిచిందని మంత్రి అన్నారు. నీటిని పొదుపుగా వినియోగించాలని, ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు. తుమ్మల చెరువుకు గోదావరి జలాలు అందించాలని రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని, వారి సాగునీటి కలను మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా సాకారం చేస్తున్నామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావం తక్కువగా ఉండే స్థిరమైన వ్యవసాయం కోసం రైతులు పామాయిల్ సాగును చేపట్టాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని చెప్పారు.

## ఇంటి వద్దకే 'మీ సేవ' సేవలు

(మొదటి పేజీ తరువాయి)

సేవలను అందిస్తారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఈసీ కాపీలు, పోలీసు శాఖకు సంబంధించిన సేవలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లతో పాటు మీ సేవ ద్వారా అందించే ముఖ్యమైన పౌర సేవలను ఇంటి వద్దనే పొందే అవకాశం కల్పించారు. ఈ సేవల నిర్వహణ కోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు, గ్రామస్థాయి పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక శిక్షణ అందించారు. తొలి దశలో క్యూర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా డోర్ డెలివరీ సేవలను అమలు చేయనున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ సేవలను విస్తరించనున్నారు.

## బీఆర్ఎస్‌ది దోపిడీ పాలన.. కాంగ్రెస్‌ది సంక్షేమ పాలన

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తమది చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వమని పొంగులేటి అన్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డుల ఊసే ఎత్తలేదని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించామని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేశామని, మహిళలకు రూ.72 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. అసెంబ్లీ దళిత స్పీకర్ తల్లి పట్ల బీఆర్ఎస్ నేతలు అహంకారపూరిత భాష ఉపయోగించడం బాధాకరమని మంత్రి విమర్శించారు. అర్హులైన వారందరికీ మూడో, నాలుగో విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి



## బృందావన్ కాలనీలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం

### 650 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బృందావన్ కాలనీలో శ్రీ బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయదేవ్ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ సంతోష్ గౌర్ పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 650 మందికి థైరాయిడ్, గుండె విద్యుత్ పరీక్ష, రక్తపోటు, రక్తంలో చక్కెర తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుడు గోదా పాండు యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో బాలరాజు యాదవ్, సత్యం యాదవ్, సుభాష్ బీరాధర్, సదానంద్, చెన్నప్ప, సంజయ్, పవన్ సేట్, మల్లికార్జున్, ఆదిరెడ్డి, శివ బీరాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 2.01 లక్షలకు వినాయకుడి లడ్డూ సొంతం

### - ప్రగతి కాలనీలో హోరాహోరీగా లడ్డూ వేలం.. ఫ్రెండ్స్ గ్రూప్‌కు దక్కిన గణనాథుడి ప్రసాదం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :





ప్రగతి కాలనీలో ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం, లక్కీ కూపన్ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లడ్డూ వేలంలో ఫ్రెండ్స్ గ్రూప్‌కు చెందిన 11 మంది సభ్యులు సంయుక్తంగా పాల్గొని రూ.2,01,000లకు లడ్డూను దక్కించుకున్నారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు అక్కెం కృష్ణ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు వేలంలో గెలుచుకున్న లడ్డూను ఫ్రెండ్స్ గ్రూప్‌కు, లక్కీ డ్రాలో గెలిచిన లడ్డూను నవారు శ్రీ బ్రహ్మిణి రెడ్డికి అందజేశారు. అదేవిధంగా రూ.100 లక్కీ కూపన్ డ్రా నిర్వహించగా నవారు శ్రీ బ్రహ్మిణి రెడ్డి విజేతగా నిలిచి మరో లడ్డూను గెలుచుకున్నారు.

ఈ కార్యక్రమం లో గ్రూప్ సభ్యులు సమ్మిరెడ్డి శశిధర్ రెడ్డి, మైలిక కీర్తి యాదవ్, కట్టెగమ్ముల శ్రీనివాస్, నవారు మహేందర్ రెడ్డి, ముద్దం రంజీత్ రెడ్డి, అక్కెం రవీందర్ యాదవ్, పిశాటి నరేందర్ రెడ్డి, తుమ్మల నవీన్ రెడ్డి, మొగులపల్లి సిద్ధు రెడ్డి, గుర్రం సాయి కిరణ్ రెడ్డి, నవారు దీపక్ రెడ్డి పాల్గొన్నారు.

## దుర్గా నగర్‌లో గణనాథుడికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :



దుర్గా నగర్ బంగారు మైసమ్మ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సానెం జీవన్ గౌడ్, జె. మహేష్ గౌడ్, టి. ప్రేమ్ దాస్ గౌడ్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జె. ఆనంద్ గౌడ్, జె. సత్యానందం గౌడ్, జె. సాయికిరణ్, శ్రీ సాయి గౌడ్, ప్రభానందం గౌడ్, చందు, రాఘవేంద్ర గౌడ్, మిట్టు, తేజు, రిత్విక్ గౌడ్, బాల్ రెడ్డి, మారయ్య, అక్కెం కృష్ణ యాదవ్, జి. వీరస్వామి, జి. కృష్ణ యాదవ్, కళ్యాణ్, లక్ష్మారెడ్డి, టి. బల్‌రాజ్ గౌడ్, సిరిగల సాయి, రోహిత్ గౌడ్, మధు, హరీష్ గౌడ్, తాళ్ల గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి: ( వార్త వేదిక సూర్య )

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలంలోని గోదావరిఖని గోదావరి బ్రిడ్జి వద్ద వినాయక నిమర్జన ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,(స్థానిక సంస్థల అదనపు కలెక్టర్) జె. అరుణ శ్రీ తో కలిసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన భద్రతా , సౌకర్యాల ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి, నిమజ్జనం పూర్తయ్యే వరకు పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు.

?నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేర బ్యారికేడ్లు, క్రేన్లు,



విద్యుత్ సరఫరా, తాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి, నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లను, క్రేన్ల మరమ్మతులు చేసేందుకు మెకానిక్‌లను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఏసీపీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## క్షయ నిర్మూలన కార్యక్రమంపై అదనపు కలెక్టర్ సమీక్ష

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మోహి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ స్వర్ణకుమారి ఆధ్వర్యంలో క్షయరహిత భారత్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వైద్యులు, పర్యవేక్షకులు పాల్గొన్ని జిల్లాలో క్షయ వ్యాధి పరిస్థితి, గుర్తించిన బాధితులు, వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స వివరాలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారుల నుంచి వివరాలు సేకరించారు. క్షయ వ్యాధి నిర్మూలనకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు రాకేష్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సత్య, జిల్లా ప్రజారోగ్య కార్యక్రమాల నిర్వహణాధికారి విల్సన్, విజయ్ కుమార్, రహీం, నరేష్ కుమార్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్‌లో గులాబీ గర్జన.. రామన్నకు ఘన స్వాగతం

### - కేటీఆర్ రాకతో కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు.. 'సీఎం.. సీఎం' నినాదాలతో హోరెత్తిన కాటేదాన్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :

కాటేదాన్, మైలార్దేవ్‌పల్లి డివిజన్లు బీఆర్ఎస్ శ్రేణుల సందడితో హోరెత్తాయి. బాలాపూర్ గణనాథుడి దర్శనానికి వెళ్తున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో కరతాళ ధ్వనులు, నినాదాలతో రామారావుకు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సన్మానించారు. రామారావు కార్యకర్తలు, నాయకులకు కరచాలనం చేస్తూ అభివాదం చేశారు. రామారావు రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేయడంతో కాటేదాన్, మైలార్దేవ్‌పల్లి ప్రాంతాలు మార్మోగాయి. కొద్దిసేపటి కార్యక్రమానికే భారీగా కార్యకర్తలు, అభిమానులు తరలిరావడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ రామారావు రాక



బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలైనా, శాసనసభ ఎన్నికలైనా బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, ముకిత్ చందా, ధర్మారెడ్డి, లక్ష్మీరాజ్, మైసిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శివ ముదిరాజ్, శేఖర్, గంజి రాజు, అనిల్, సంతు గౌడ్, రాజేష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, శ్రీను, అప్ప, ప్రవీణ్, యాదయ్య, కొంపల్లి జగదీష్, సునీల్, ప్రసన్న, పుష్ప, వెంకటరమణ, మల్లేష్ నేత, భాస్కర్, చిరంజీవి, సురేష్, చిన్న, శ్రీనాథ్, మహేష్, కాంతు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ కార్యదర్శి పార్వతల రాజేందర్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :

జంగమ్మెట్‌లోని జై దుర్గా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పార్వతల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మహేష్, అశోక్, సదా మహిశంకర్,



రఘు, ఉదయ్, వరించీ, మహేందర్, పి. సదా మహిశంకర్, శివ తదితరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

# ఖైతాలాపూర్ డివిజన్‌లో వీధి దీపాల సమస్యపై బీజేపీ నిరసన

### సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కారం చూపాలి....వడ్డేపల్లిరాజేశ్వరరావు.

కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య) :

కూకట్ పల్లి నియోజకవర్గం, కైలాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాలు సక్రమంగా పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖైతాలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. డివిజన్‌లోని అనేక కాలనీలలో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా గణేష్ నిమర్జన కార్యక్రమాల సందర్భంగా వెలుతురు లేక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని రాజేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా చీకటిని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు అవకాశం ఏర్పడుతోందని, మాదకద్రవ్యాలు సేవించి తిరిగే వ్యక్తుల కారణంగా రాత్రివేళల్లో విధులు ముగించుకుని వెళ్లే మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై ప్రజలు ఇప్పటికే పలుమార్లు ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంతో నిరసన చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు అధికారులకు వినతిపత్రం అందజేసి, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. నిరసన కార్యక్రమానికి స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పాటు, వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖైతాలపూర్ డివిజన్ నాయకులు ఐలయ్య యాదవ్, కోడిచెర్ల వినోద్, శేఖర్ గుప్తా, పండుగ రేణుక, జీవన్, ఈ.సాయి ప్రసాద్, శ్రీనివాస్ చారి, శివా చారి, వంశీ నేత, నాని, సితారం, అనిత, కృష్ణ, కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ నగర్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు...అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ రాజీవ్ గాంధీ నగర్ లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ సిద్ది వినాయక అసోసియేషన్ వినాయక మండపం వద్ద పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. శ్రీ మానస స్కూల్ అఫ్ డాన్స్ అధినేత్రి, మాస్టర్ శ్రీ టుమాటి ప్రణవిల శిష్య బృందం చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన ఎంతో అద్భుతంగా ఉందని ప్రతి ఒక్కరూ అభినందించారు. కాలనీలో ఇలాంటి చక్కటి సాంస్కృతిక ప్రదర్శనను అందించినందుకు ప్రణవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నృత్య ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులందరికీ మెమెంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనివాసులు, మహిళలు నాయకులు, తల్లీతండ్రులు, యువకులు, భక్తులు, టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు.



## మామిడిపల్లిలో వైభవంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :

మామిడిపల్లిలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతినెలా నిర్వహించే కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆడికే మహేందర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం పల్లకి సేవ పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 23(వార్త వేదిక సూర్య)



గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని టీం వానర యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్ ఆమంచ మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ మంద జగన్ హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయమని అన్నారు. గణనాథుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాళి జిల్లా జనరల్ సెక్రటరీ మేకల సారంగపాణి, అంబర్‌నగర్ అధ్యక్షులు కొండ కిషోర్ గౌడ్, చింతకింది మల్లేష్, ఆమంచ నాగేష్, గబ్బెట రాజు, ఒగ్గు శ్రీధర్, వల్లపు మురళి, సాయికుమార్ పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

మంథని ( వార్త వేదిక సూర్య ):



మంథని మండలంలోని రచ్చపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల రాజేందర్ తండ్రి బుధవారం అనారోగ్యం తో మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఆరెల్లి కిరణ్, నాగరాజు, రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయుడి కృషి

నర్సాపూర్, వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 23:



నర్సాపూర్ మండలం ఇబ్రహీంబాద్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం పట్ల గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా డాక్టర్.బోడ వీరు భాయ్ గత 2024 జూలై 1న బదిలీపై వచ్చారు. 2024-25 విద్యా సంవత్సరం లో పాఠశాలలో కేవలం నలుగురు విద్యార్థులు మాత్రమే ఉండగా, 2025-26 విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య ఆరుకు చేరింది. ఈ 2026-27 విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను తొమ్మిదికి పెంచేలా చర్యలు చేపట్టడం విశేషం. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడటం, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలను వివరించడం, పిల్లలకు మెరుగైన విద్య అందేలా కృషి చేయడం ద్వారా పాఠశాలపై నమ్మకం పెంచేందుకు ప్రధానోపాధ్యాయుడు కృషి చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. 2025 సంవత్సరం సెప్టెంబర్ 4న అప్పటి కలెక్టర్ రాహుల్ రాజ్ తండాలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి, విద్యార్థుల సామర్థ్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రూప్ సింగ్ తండా సర్పంచ్ గేమ్యా నాయక్, ఉప సర్పంచ్ మంజుల మాన్‌సింగ్ నాయక్ సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు డాక్టర్.బోడ వీరు భాయ్‌ను వారు అభినందించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 126
గురువారం
24 సెప్టెంబర్ 2026

## జనసేన తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య) :**



జనసేన పార్టీ తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ గా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ నియమితులయ్యారు.

గతంలో ఉన్న కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు చేస్తూ 10 మంది సభ్యులతో సవరించిన జాయినింగ్ కమిటీకి కన్వీనర్ గా ఆయన వ్యవహరిస్తారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రకటించింది. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అలాగే రాబోయే ఎలక్షన్లలో జనసేన పార్టీ జెండాను ఎగురవేస్తామని దిమా వ్యక్తం చేశారు.

## టీమ్ బీవైఏ గణేష్ మండపానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**- గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :**



రాజేంద్రనగర్‌లో టీమ్ బీవైఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా మండపంలో కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా టీమ్ బీవైఏ సభ్యులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను ఘనంగా స్వాగతించి, మండపానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గణేష్ మండపాన్ని సందర్శించడంతో నిర్వాహకులు, భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీమ్ బీవైఏ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో ఘనంగా 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**- ఆయుర్వేదంతో ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన అవసరం**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :**



రంగారెడ్డి జిల్లా యాచారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో 11వ ఆయుర్వేద దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఉమారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. ప్రాచీన వైద్య విధానమైన ఆయుర్వేదం ఎంతో విశిష్టమైనదని అన్నారు. ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఆయుర్వేద వైద్య విధానాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.

ఈ ఏడాది "ఆరోగ్యకరమైన రేపటి కోసం ఆయుర్వేదం" అనే ఇతివృత్తంతో ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయుర్వేద వైద్య విధానంలోని ప్రయోజనాలను ప్రజలకు వివరించి, ఆరోగ్య పరిరక్షణలో దాని ప్రాధాన్యతను తెలియజేయాలని అన్నారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు డాక్టర్ కిరణ్మయి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాకారం జాగీర్ శివాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డు 7,61000 వేల రూపాయలు పలికింది

**మొయినాబాద్ సెప్టెంబర్ 23,( వార్త వేదిక సూర్య)**



మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామంలోని శివాలయం టెంపుల్ లో ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసిన ఆ గణనాథుని లడ్డూ వేలంపాటలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా ఆ విగ్నేశ్వరుని వద్ద పూజలు అందుకున్న లడ్డు కోసం అధిక సంఖ్యలో పోటీపడ్డారు.

ఈ హోరా హోరీ పోటీలో నవరాత్రులు పూజలు అందుకున్న లడ్డును 7,61,000/- రూపాయలకు సామ ప్రభాకర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,శివాలయం కమిటీ సభ్యులతో కలిసి లడ్డును ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా లడ్డు వేలంపాటలు దక్కించుకున్న వారు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సంతోషంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, గ్రామస్తులు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

**- ఉద్యోగులు సమయపాలన పాటించాలి..**
**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :**



రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖపై అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి సమీక్ష నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. స్వర్ణకుమారితో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, కార్యక్రమ అధికారులు, వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల్లో సిబ్బంది పని విభజన ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత పటిష్టం చేయాలని, జూనియర్ వైద్యుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని సూచించారు. జిల్లాలో అమలు చేస్తున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో రంగారెడ్డి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సమష్టిగా పనిచేయాలని తెలిపారు. విధుల్లో సహకరించని, నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమం నుంచి ప్రత్యక్ష లబ్ధి బదిలీ కింద రూ.98 లక్షలు విడుదల చేసినట్లు, మిగిలిన రూ.2 లక్షలు కూడా త్వరలో విడుదల చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. స్వర్ణకుమారి తెలిపారు.

## జర్నలిస్టుల రక్తదాన శిబిరం గ్రేట్..!



**- వెల్డన్ యాదగిరి అంటూ అభినందించిన జిల్లా కలెక్టర్**

**- శాలువాతో సత్కారం**

**ప్రశంసా పత్రం అందజేత**

**సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 23:**

వెల్ డన్ యాదగిరి.. గుడ్ జాబ్ అని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు. నేనే మీకు శాలువా కప్పాలి అంటూ శాలువాతో సత్కరించారు. రక్తదాన శిబిరానికి సంబంధించిన ప్రశంసా పత్రాన్ని యాదగిరి కి అందజేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యు జే- ఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి జన్మదిన పురస్కరించుకొని మంగళవారం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొనాల్సి ఉన్నది. అత్యవసర పనుల వల్ల ఆయనపాల్గొనలేకపోయారు. దీంతో బుధవారం నాడు జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు బండారు యాదగిరి ఆధ్వర్యంలో జర్నలిస్టులు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ను కలిశారు. నోట పుస్తకాలను అందించారు. రక్తదాన శిబిరం ద్వారా సమాజానికి సేవా నిరతి ని చాటి చెప్పడం గ్రేట్

అని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి మెసేజ్ వెళుతుందని అన్నారు. పుట్టినరోజునాడు కేక్ కటింగ్ తో వేడుకలు జరపకుండా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిత్యం సమాజంలోని వార్తలను వెలికి తీస్తున్న జర్నలిస్టుల ద్వారా ఇలాంటి కార్యక్రమాలు జరగడం మరింత శుభ సూచకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె - ఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ తమ యూనియన్ మొదటి నుంచి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించిందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే ఫైసల్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల హక్కులను సాధించడానికి అనేక పోరాటాలు చేశామని వివరించారు. మున్ముందు కూడా తమవంతుగా సామాజిక సేవలో పాల్గొంటామని

ఈ సందర్భంగా యాదగిరి పేర్కొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ( డిపిఆర్ఓ) విజయలక్ష్మి కూడా ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరిని అభినందించారు. రక్తదానం ద్వారా ప్రమాదంలో ఉన్న వారికి మేలు కలుగుతుందన్నారు. సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచిదన్నారు. జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ప్రభాకర్, చిన్నా మధ్యతరగతి పత్రికల సంఘం ఉపాధ్యక్షుడు నజీర్,కోశాధికారి లక్ష్మణ్, రథసారథి సీఈవో సంతోష్ గౌడ్, ఏబీఎన్ శ్రీకాంత్, టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు ఇర్షాన్, విజయ రాజు, డి. శ్రీకాంత్ దొంతి మహేష్ , సాక్ష్యం శ్రీనివాస్, నవీన్ కుమార్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు మత్స్యకార సంఘం హోరాహోరీగా లడ్డూ వేలం..

**50,000కి వినాయకుడి లడ్డూ కైవసం చేసుకున్న ఫిష్ కటింగ్ కృష్ణ**

**30,000 వెంకటపురం బిక్షపతి చిన్న లడ్డు కైవసం**

**దక్కిన గణనాథుడి ప్రసాదం**

**గణనాథుడి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలి**

**ఘనంగా వేదమంత్రాలతో గణనాథుని శోభయాత్ర**

**మొయినాబాద్, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ) :**



చిలుకూరు మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడి లడ్డూ వేలం లో వినాయక ఉత్సవాల్లో భాగంగా లడ్డూ వేలం, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లడ్డూ వేలంలో 50,000కి వినాయకుడి లడ్డూ కైవసం చేసుకున్న ,ఫిష్ కటింగ్ కృష్ణ,30,000 వెంకటపురం చిన్న లడ్డు బిక్షపతి కి దక్కిన గణనాథుడి ప్రసాదం దక్కించుకున్నారు మత్స్యకార సంఘ అధ్యక్షుడు కొండకళ్ళ శ్రీనివాస్ ముదిరాజ్ , మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగురాజు ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు మంచిరేవుల శ్రీరాములు సంఘ సభ్యులను గ్రామస్తులను సన్మానించారు వారు మాట్లాడుతూ మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు గ్రామ ప్రజలపై దండిగా ఉండాలి విగ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలతో సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా వినాయక ఊరేగింపు కార్యక్రమం భక్తులను ఎంతో ఆకర్షించింది. వేద పఠనం, భక్తి పాటలతో అందరిని ఆకట్టుకుంది. గణపతి నిమర్జనం ఊరేగింపులో ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శిరీష కిరణ్, యాదగిరి,, సంఘ సభ్యులు , మాజీ అధ్యక్షులు యాదయ్య డబ్బా రాములు ముదిరాజ్, నాళం మంజనేయులు, చాకలి గూడెం రాజు సంఘ సభ్యులు గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నల్గొండ రైల్వే ఫ్లైఓవర్‌పై నిత్యం ట్రాఫిక్ రద్దీ.. ప్రమాదాల ముప్పు

**ఉదయం, సాయంత్రం వేళల్లో పెరుగుతున్న రద్దీపై ప్రభుత్వం దృష్టి సారించాలి**

**రైల్వే ఫ్లైఓవర్‌ను విస్తరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**బీజేపీ రాష్ట్ర నాయకులు పాలకూరి రవి గౌడ్**



**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య )**

నల్గొండ పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్‌పై ఉదయం, సాయంత్రం వేళల్లో తీవ్రంగా పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వరుసగా చోటుచేసుకుంటున్న ప్రమాదాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలకూరి రవి గౌడ్ కోరారు. నల్గొండ పట్టణ జనాభా రోజురోజుకూ పెరగడంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో రైల్వే ఫ్లైఓవర్‌పై వాహనాల రద్దీ విపరీతంగా పెరుగుతోంది. ఫ్లైఓవర్ వెడల్పు తక్కువగా ఉండటంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు సురక్షితంగా రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి ట్రాఫిక్ జామ్‌కు దారితీయడంతో పాటు ప్రమాదాలకు కూడా కారణమవుతోందన్నారు. గతంలో కూడా రైల్వే ఫ్లైఓవర్‌పై పలువురు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని, ప్రజల భద్రతకు సంబంధించిన ఈ సమస్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నల్గొండ పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రైల్వే స్టేషన్ ఫ్లైఓవర్‌ను విస్తరించడంతో పాటు అవసరమైన చోట రహదారుల వెడల్పును పెంచాలని తెలిపారు. కేవలం ట్రాఫిక్‌ను నియంత్రించే తాత్కాలిక చర్యలతో సమస్య పరిష్కారం కాదని, సమగ్రంగా అధ్యయనం చేసి శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ పట్టణ ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న రైల్వే స్టేషన్ ఫ్లైఓవర్ ట్రాఫిక్ సమస్య పై ప్రత్యేక దృష్టి సారించాలని పాలకూరి రవి గౌడ్ కోరారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా, ప్రమాదాలకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలకూరి రవి గౌడ్ కోరారు.

## గంగిడి విష్ణువర్ధన్ రెడ్డి మృతి బాధాకరం

**-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య ):-

డిండి మండలం దాసరినెమిలిపూర్ గ్రామానికి చెందిన గంగిడి విష్ణువర్ధన్ రెడ్డి మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో గంగిడి విష్ణువర్ధన్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించిన రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, విష్ణువర్ధన్ రెడ్డి మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,ఉప్పుగంటి ప్రశాంత్ రావు,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండ

## చిలుకూరు హనుమాన్ దేవాలయ గణనాథుడి ఆధ్వర్యంలో ఘనంగా బొజ్జ గణపయ్య లడ్డూ వేలంపాట

**రూ.1,01000 లక్ష వెయ్యి రూపాయలకు దక్కించుకున్న వడ్ల కృష్ణ చారి .**

**మొయినాబాద్ , సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):**



మండల పరిధిలోని చిలుకూరు హనుమాన్ దేవాలయంఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ. 1,0,1000 లక్ష వెయ్యి రూపాయలకు

వడ్ల కృష్ణ చారి కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. వడ్ల కృష్ణాచారి కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ మండపం వద్ద నుండి సన్నాయి వాయిద్యాలతో కాలనీవాసులు అందరు కలిసి ఉత్సాహపరితంగా గల్లి గల్లి తిరిగినావు రామం భజే నీ గల్లి కోస్తున్నా ము రామంభజై గణేష్ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ ఇందుకు సాగారు . ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా గణపతుల శోభాయాత్ర

**గట్టుప్పల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుడి శోభాయాత్ర**

**గట్టుప్పల .సెప్టెంబర్ 23.వార్త వేదిక సూర్య:**



గట్టుప్పల మండల పరిధిలో ఆయా గ్రామాల్లో తొమ్మిది రోజులుగా నవరాత్రుల పూజలు అందుకున్న గణపయ్య బుధవారం నిమజ్జనం శోభాయాత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా బుధవారం పూజల అనంతరం అన్నప్రసాదన్నీ నిర్వహించారు. యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డు వేలంలో 1 లక్ష రూపాయల కు నామని ధనంజయ్య దక్కించుకున్నారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు శోభాయాత్ర ప్రశాంతంగా సాగింది. పలు విధుల్లో ఆట పాటలతో కోలాటాల నృత్యాలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ లో ధన్వంతరి జయంతి వేడుకలు

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య )**




ధన్వంతరి జయంతి సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఎన్జీ కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా యోగా వాక్ నిర్వహించి, విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుహాసిని సోలోమని మాట్లాడుతూ.. ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. విద్యార్థి దశ నుంచే యోగా, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన పెంచుకోవడం ఎంతో అవసరమన్నారు. ఆయుష్ వైద్య విధానాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ధన్వంతరి జయంతి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం ఆయుష్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రుచిత, డీపీఎం కళ్యాణ్, ఫార్మసిస్టులు భుజంగరావు, విజయలక్ష్మి, మెర్సీ, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని పూజలో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్

**దేవరకొండ సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య ):-**



పీఏపల్లి మండల టౌన్ లోని గణనాథుని పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి సన్మానించారు తదనంతరం భీల్యా నాయక్ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా మెలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు ఈకార్యక్రమంలో బొడ్డుపల్లి మహేందర్, సహదేవుడు,దర్మపురం శ్రీనివాస్,పేర్ల రవి, సైదులు,అమరెందర్,మల్లేష్ అజయ్,పంది మణిపాల్,గ్యార ప్రశాంత్ ,మదార్, నారాయణ దాసు, వెంకన్న,మంజునాద్, రాంబాబు, చింటు తదితరులు పాల్గొన్నారు



# నాగర్‌కర్నూల్



## వినాయక మండపాన్ని దర్శించుకున్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య ):-**

డిండి (గుండ్లపల్లి) మండలంలోని ఖానాపూర్ గ్రామంలో కొలువుదీరిన గణనాథుని నేడు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలేనరసింహారెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఆ గణనాథుని ఆశీస్సులు ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖాసంతోషాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారికి మొక్కులు చెల్లించుకొని వినాయకుని నిమజ్జనం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించడం జరిగింది

అనంతరం కమిటీ సభ్యులు నరసింహారెడ్డి గారిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది

ఈ సందర్భంగా శ్రీ కృష్ణ కమిటీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని పలువురికి అన్నప్రసాదం వడ్డించిన నరసింహారెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, గ్రామ సర్పంచ్ ప్రతిమ విజేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అనుపటి వెంకటయ్య, రోహిత్, రోహిత్ రెడ్డి, హరీష్ రెడ్డి, నరేందర్, శ్రీహరి, మరియు గ్రామ ప్రజలు పాల్గొనరు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సతీష్‌కు ఘన సన్మానం

**దేవరకొండ సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య):-**




నూతనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆడెపు సతీష్ మాదిగకు ఘన సన్మానం లభించింది. అంగడిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తోటిపల్లి సత్తమ్మ నాగేష్ ఆధ్వర్యంలో సతీష్ మాదిగను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఆడెపు సతీష్ మాదిగకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రజల హక్కుల సాధన కోసం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆల్మట్టి నుంచి జూరాలకు నీటి విడుదలకు సానుకూల స్పందన

### కర్ణాటక సీఎం డీకే శివకుమార్‌తో మరోసారి భేటీ అయిన తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):**




ఉమ్మడి పాలమూరు జిల్లాలో నెలకొన్న నీటి ఎద్దడి, పంటల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆల్మట్టి నుంచి జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని తెలంగాణ మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కోరారు. ఈ మేరకు సీఎం డీకే శివకుమార్‌తో మంత్రులు, ఎమ్మెల్యేలు మరోసారి భేటీ అయ్యారు.

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఆల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న నీటి కొరత, పంటల పరిస్థితులను వివరించారు.

పాలమూరు ప్రాంత రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మానవతా దృక్పథంతో ఆల్మట్టి నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి విడుదలకు సహకరించాలని కోరారు.

తెలంగాణ మంత్రుల విజ్ఞప్తిపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నీటి విడుదల అంశంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో జూరాల ఆయకట్టు పరిధిలోని రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### పలు వినాయక మండపాలు, ఆలయాల్లో గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

### 11వ వార్డులో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే

**దేవరకొండ, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య ):-**

వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కొలువుదీరిన గణనాథులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు

పలు ఆలయాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు

దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు సాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని అనంతరం శివాలయంలో కొలువైన గణనాథుడిని, 11వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడిని, కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద కొలువైన గణనాథుడిని ఎమ్మెల్యే బాలు నాయక్ దర్శించుకున్నారు

అనంతరం కొండమల్లేపల్లి శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండమల్లేపల్లి కన్యకా పరమేశ్వరి ఆలయంలోని వినాయకుడిని తిరుమలనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని దర్శించుకున్నారు

అనంతరం దేవరకొండ పట్టణంలోని పాత రామాలయంలోని వినాయకుడిని 1వ వార్డులోని ముత్యాలమ్మ గుడి వద్ద కొలువైన గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

11వ వార్డులో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే

దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో కొలువైన గణనాథుడిని దర్శించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు తన చిన్ననాటి జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో పంచుకున్నారు.

మేము చిన్నతనంలో ఈ ప్రాంతంలో, ఇదే కాలనీలో చదువుకునే రోజుల్లో వినాయక చవితి సందర్భంగా ఇక్కడే గణపతిని ఏర్పాటు చేసుకునేవాళ్లం. అప్పటి రోజులు, నాటి మిత్రులు, వినాయక ఉత్సవాల జ్ఞాపకాలు ఇప్పటికీ గుర్తున్నాయి"



అంటూ అక్కడి కమిటీ సభ్యులతో తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు

చిన్ననాటి నుంచి వినాయక చవితి పండుగతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, అప్పటి ఉత్సవాల జ్ఞాపకాలను కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే బాలు నాయక్ పంచుకోవడంతో అక్కడి వాతావరణం ఆత్మీయంగా మారింది.

ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి. రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలి. ప్రతి కుటుంబంలో ఆనందం, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలి. నియోజకవర్గ ప్రజలందరికీ గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు

వినాయక నిమజ్జన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని భక్తులకు సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించి గణపయ్య వద్ద నవరాత్రులు పూజలో ఉన్న లడ్డును వేలంలో దక్కించుకున్న భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

భక్తులతో సందడిగా వినాయక మండపాలు

ఎమ్మెల్యే బాలు నాయక్ పలు వినాయక మండపాలు, ఆలయాలను సందర్శించిన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు, యువత, కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు

ఈ కార్యక్రమాల్లో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దూదిపాల వేణుధర్ రెడ్డి, వేమన్ రెడ్డి, వాంకునావత్ బిక్కు నాయక్, దొండేటి మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, కిన్నెర హరికృష్ణ, తేరా సత్యం రెడ్డి, రవి నాయక్, బాబురామ్ నాయక్, సేవా నాయక్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# వినాయకుడి లడ్డూ వేలంలో విజేతలకు ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందనలు



### రూ.1.25 లక్షలకు లడ్డూ దక్కించుకున్న మహాలక్ష్మయ్య--నాగమణి దంపతులు

### రూ.50,116లకు పెద్ద లడ్డూ గెలుచుకున్న కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర

### వినాయక పూజల్లో పాల్గొని నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలు కోరుకున్న ఎమ్మెల్యే

**దేవరకొండ, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య ):-**

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దేవరకొండ పట్టణంలో నిర్వహించిన వివిధ గణేష్ ఉత్సవ కార్యక్రమాల్లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూ వేలం, లక్కీ డ్రా కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన వారిని ఎమ్మెల్యే అభినందించారు.

రూ. 1,25,116లకు లడ్డూ వేలం

దేవరకొండ పట్టణంలోని 7వ వార్డు ఎంకేఆర్ నగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రూ. 1,25,116లకు తెల్దేవర్‌పల్లి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డికూర మహాలక్ష్మయ్య--నాగమణి దంపతులు లడ్డూను దక్కించుకున్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు వారిని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గణేష్ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

రూ. 50,116లకు పెద్ద లడ్డూ.. కౌన్సిలర్ సొంతం

అనంతరం ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద నిర్వహించిన పెద్ద లడ్డూ వేలం పాటలో రూ. 50,116లకు 7వ వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర లడ్డూను గెలుచుకున్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ గారు సాయి చంద్రను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నిర్వహించిన చిన్న లడ్డూ లక్కీ డ్రా కార్యక్రమంలో విజేతగా నిలిచిన రంగులాల్ రక్షిత లను కూడా ఎమ్మెల్యే అభినందించారు.

మార్కెట్ యార్డ్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవం

అనంతరం దేవరకొండ మార్కెట్ యార్డ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలి. రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలి. ప్రజలందరి యోగక్షేమాలు బాగుండాలని గణనాథుడిని ప్రార్థిస్తున్నాను అని అన్నారువినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులను ఎమ్మెల్యే అభినందించారు. భక్తి భావంతో పాటు ఐక్యత, సోదరభావంతో పండుగను జరుపుకోవడం అభినందనీయమని అన్నారు

ఈ కార్యక్రమంలో మారుపాకుల సురేష్ గౌడ్, హనుమంతు వెంకటేష్ గౌడ్, హనుమంతు సాయి చంద్ర గౌడ్, కిన్నెర హరికృష్ణ, సోమాని నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీ తదితరులు పాల్గొన్నారు

# ఏ.ఐ.కే.ఎం.ఎస్ జాతీయ మహాసభలకు తరలిరండి




చిత్తలూరు గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ

**నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య )**

ఈ నెల 28, 29, 30 తేదీలలో ఖమ్మం నగరంలో జరగనున్న అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ ఆధ్వర్యంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి సిలువేరు జానయ్య మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించేందుకు జాతీయ మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని అన్నారు.

రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సెప్టెంబర్ 28న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రైతు, కూలీలు తిప్పిగొట్టారని అన్నారు. రైతు హక్కుల కోసం పోరాడుతున్న ఏ ఐ కే ఎం ఎస్ మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీ ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు సిలువేరు సునీత, ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు యల్లంల సైదులు, తుడి శ్రీశైలం, వంగూరి అంజయ్య, కే. పాండయ్య, కే. సంతోష్, సీ హెచ్ పద్మారావు, గుగ్గిళ్ల రాములు, భద్రమ్మ, బట్టు ప్రశాంత్, వీరేశం, సోమయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనానికి పటిష్ట భద్రతా చర్యలు..

### శాంతియుతంగా, సురక్షితంగా నిమజ్జనం నిర్వహించాలి: డీఎస్పీ వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**

వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా నిర్వాహకులు, భక్తులు, ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన పలు సూచనలను ఆయన వెల్లడించారు.

నిమజ్జన ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని, అధిక శబ్దంతో వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉన్నందున నిబంధనలు ఉల్లంఘించవద్దని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పాటిస్తూ నీటిలో లోతుకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

విగ్రహాల తరలింపు, ఊరేగింపు సమయంలో విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని, విద్యుత్ ప్రమాదాలకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసుల సూచనలకు సహకరించాలని కోరారు.

నిమజ్జన సమయంలో ఎలాంటి గొడవలు, వాగ్వాదాలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని, చిన్నపిల్లలను ఒంటరిగా వదిలివేయకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మత, కుల, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ప్రచారాలకు దూరంగా ఉండాలని తెలిపారు.

అదేవిధంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన రెచ్చగొట్టే పాటలు, నినాదాలు, అవమానకరమైన లేదా వివాదాస్పద వ్యాఖ్యలు చేయరాదని డీఎస్పీ స్పష్టం చేశారు. నిమజ్జన కార్యక్రమాలను రాజకీయ వివాదాలకు వేదికగా మార్చకుండా శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని కోరారు.

సోషల్ మీడియాలో నిర్ధారణ లేని వార్తలు, పాత వీడియోలు, మార్ఫింగ్ ఫొటోలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చేయరాదన్నారు. వదంతులను నమ్మకుండా, ఏదైనా అనుమానం ఉంటే పోలీసు అధికారులను సంప్రదించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని సూచించారు.

నిమజ్జన రూట్లు, వాహనాల మళ్లింపు, పార్కింగ్, భద్రతా ఏర్పాట్ల విషయంలో పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది సూచనలు తప్పక పాటించాలని తెలిపారు. నిర్ణయించిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లరాదన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ప్లాస్టిక్, చెత్త, పూజా సామగ్రిని నీటిలో వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే వేయాలని కోరారు.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659360 లేదా 112కు సమాచారం అందించాలని డీఎస్పీ సూచించారు.

వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, సురక్షితంగా, సోదరభావంతో నిర్వహించేందుకు ప్రజలు, నిర్వాహకులు, యువత, వాహనదారులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు కోరారు.

# రుద్రారం గ్రామంలో ఫామ్ పాండ్ పనుల పరిశీలన..

### నవాబుపేట ఎంపీడీఓ..

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య):**



నవాబుపేట మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఫామ్ పాండ్ పనులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా నవాబుపేట ఎంపీడీఓ జయరాం నాయక్,ఏపీవో జ్యోతి తో కలిసి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కూలీలతో మాట్లాడారు.

ఫామ్ పాండ్ పనుల్లో పాల్గొంటున్న కూలీలతో ఎంపీడీఓ మాట్లాడి, వారికి అందుతున్న కూలీ వేతనాలు, పని విధానం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనిని నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించడం ద్వారా గరిష్ట వేతనం పొందే విధానంపై కూలీలకు అవగాహన కల్పించారు.

అలాగే పని ప్రదేశంలో కూలీలకు అవసరమైన సౌకర్యాలు, హాజరు నమోదు తదితర అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 126
గురువారం 24 సెప్టెంబర్ 2026



# తమిళనాడు బీజేపీ సహ ఇన్‌చార్జిగా డీకే అరుణ

## నియామక ఉత్తర్వులు జారీ చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య ):

బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణకు చెందిన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణకు కీలక బాధ్యతలు అప్పగించింది. తమిళనాడు రాష్ట్ర బీజేపీ సహ ఇన్‌చార్జిగా డీకే అరుణను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఉత్తర్వులు జారీ చేశారు.

తమిళనాడులో పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడంతో పాటు, పార్టీ సంస్థాగత కార్యక్రమాల సమన్వయంలో డీకే అరుణ కీలకంగా వ్యవహరించనున్నారు. పార్టీ జాతీయ నాయకత్వం తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల డీకే అరుణ కృతజ్ఞతలు తెలిపారు.

తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. తనపై విశ్వాసం ఉంచిన బీజేపీ జాతీయ నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు సూచనలు ఇవ్వాలి

## సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ఇంజనీర్ల పాత్ర కీలకం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య )




ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు ఇంజనీర్లు ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్‌లో "ఎల్‌నినో ప్రభావం--సాగునీటి రంగం, వ్యవసాయం" అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా నల్లగొండకు చెందిన ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి మంత్రి నివాళులర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డు గ్రహీతలు రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ చంద్రమౌళి, జాతీయ భవనాల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీపతి నరసింహారెడ్డిని సన్మానించి అవార్డులు అందజేశారు.

కోటిరెడ్డి తన నియోజకవర్గంలోని తిప్పర్తి మండలానికి చెందినవారని, తిప్పర్తి వెళ్లినప్పుడల్లా ఆయన గుర్తుకొస్తారని మంత్రి తెలిపారు. కోటిరెడ్డి మాదిరిగానే ఆలోచించే వ్యక్తి రిటైర్డ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి అని, ఆయన నిజాయితీకి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. బ్రాహ్మణ వెల్లెంల ఎత్తిపోతల పథకం నీటిని చూసినప్పుడు శ్యామ్ ప్రసాద్‌రెడ్డి గుర్తుకొస్తారని అన్నారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తికి కృషి

ఇంజనీర్లు లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని, వ్యవసాయ రంగంలో వారి పాత్ర అత్యంత కీలకమని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కరువు పరిస్థితులను అధిగమించేందుకు ఇంజనీర్లు తమ సూచనలు అందించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రాజెక్టును వైఎస్ఆర్ హయాంలో పట్టుబట్టి సాధించానని మంత్రి చెప్పారు. సొరంగం పూర్తయితే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు గురుత్వాకర్షణ ఆధారంగా రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. సొరంగం పూర్తి చేయడంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని, చీఫ్ ఇంజనీర్‌గా శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయితే తన జన్మ ధన్యమవుతుందని మంత్రి అన్నారు.

గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యం

ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో మంచి పేరు సంపాదించేందుకు కృషి చేయాలని కోమటిరెడ్డి సూచించారు. రోడ్లు, భవనాల శాఖ, సీతక్క ఆధ్వర్యంలోని పంచాయతీరాజ్ శాఖల ద్వారా తొలిదశలో రూ.20 వేల కోట్లతో హెచ్ఏఎం రహదారుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి బీటీ రహదారులు నిర్మించడంతో పాటు గ్రామం నుంచి మండల కేంద్రానికి, మండలం నుంచి జిల్లా కేంద్రానికి మెరుగైన అనుసంధానం కల్పిస్తామని చెప్పారు. సింగిల్ లేన్ రహదారులను డబుల్ రోడ్లు, నాలుగు వరుసల రహదారులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో చీఫ్ సైంటిస్ట్ మురళి, ఎఫ్ఐఈ చైర్మన్ ప్రొఫెసర్ రమణ నాయక్, కార్యదర్శులు వెంకటేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



## నవాబుపేట ఎస్సై వాకిటి నరేందర్ సూచన

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట ఎస్సై వాకిటి నరేందర్ సూచించారు. నవాబుపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఓటీపీ , ఎటిఎం పిన్ , యూపీఐ పిన్ , సీవీవీ, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు.

తెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, గుర్తుతెలియని వ్యక్తుల వీడియో కాల్స్‌కు స్పందించడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. నకిలీ పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో మోసాలు, లోన్ ఆఫర్లు, ఇతర ఆన్‌లైన్ మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు ఫోన్ చేయాలని, అలాగే సైబర్‌క్రైమ్ .గోవ్ .ఇన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందించడం ద్వారా నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు.

ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ నిర్వహిస్తున్న సైబర్ అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్సై వాకిటి నరేందర్ కోరారు.

# దేశ సేవకు దక్కిన అరుదైన గౌరవం




## దివంగత జవాన్ యాదగిరికి 'బలిదాన్' బ్యాడ్జ్..

## భారత సైన్యంలో అత్యున్నత త్యాగానికి గుర్తింపుగా గౌరవం..

## భార్య లలితకు బ్యాడ్జ్ అందజేసిన ఆర్మీ అధికారులు..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య):

కూచూరు గ్రామానికి చెందిన దివంగత ఆర్మీ జవాన్ బసిరెడ్డి యాదగిరి దేశ సేవలో ప్రదర్శించిన అత్యున్నత ధైర్యసాహసాలు, త్యాగానికి గుర్తింపుగా భారత సైన్యంలో పారా స్పెషల్ ఫోర్సెస్‌కు సంబంధించిన ప్రతిష్ఠాత్మక 'బలిదాన్' బ్యాడ్జ్ గౌరవాన్ని పొందారు. "బలిదాన్ పరమ ధర్మ" (త్యాగమే సర్వోన్నత ధర్మం) అనే స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ చిహ్నం భారత సైన్యంలోని పారా యూనిట్ల ప్రత్యేక కార్యాచరణ గుర్తింపుగా భావిస్తారు.

అవార్డు ప్రదానోత్సవంలో భాగంగా బుధవారం మహబూబ్‌నగర్‌లోని పాలమూరు ఎంఎస్ డిగ్రీ కళాశాల సమీపంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గం ఆర్మీ సెంటర్‌కు చెందిన అధికారులు సుబేదార్ సుశీల్ కుమార్ తివారి, విజయ్ కుమార్లు యాదగిరి భార్య లలితకు బలిదాన్ బ్యాడ్జ్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా యాదగిరి దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు, మిత్రులు, సహాధ్యాయులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా సైనిక్ బోర్డు అధికారులు శ్రీనివాస్ రెడ్డి, విజయ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దివంగత యాదగిరి దేశ సేవకు గుర్తింపుగా లభించిన ఈ గౌరవం ఆయన కుటుంబ సభ్యులతో పాటు కూచూరు గ్రామ ప్రజలకు గర్వకారణంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌ది దోపిడీ పాలన.. కాంగ్రెస్‌ది సంక్షేమ పాలన

రీడిజైన్ల పేరుతో వేల కోట్ల ప్రజాధనం దోచుకున్నారు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ప్రారంభం.. పులుసుబొంత ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడి

హైదరాబాద్ సెప్టెంబరు 23:( వార్తా వేదిక సూర్య )

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల రీడిజైన్ల పేరుతో తెలంగాణ ప్రజల సొమ్మును వేల కోట్ల రూపాయల మేర దోచుకున్నారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడారు.

**23 వేల ఎకరాలకు సాగునీరు**

మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా ప్రస్తుతం తుమ్మల చెరువు నుంచి 4,300 ఎకరాలకు సాగునీరు అందుతున్నదని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అశ్వాపురం మండలంలోని అన్ని ప్రాంతాలకు కలిపి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విజ్ఞప్తి మేరకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పులుసుబొంత ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ఇందుకోసం అవసరమైన భూసేకరణ, అటవీ అనుమతుల ప్రక్రియను చేపడతామని తెలిపారు.

**రీడిజైన్ల పేరుతో నిధుల దుర్వినియోగం**

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో ఉమ్మడి జిల్లాలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిగాయని పొంగులేటి పేర్కొన్నారు. అయితే గత బీఆర్ఎస్ పాలకులు స్వలాభం కోసం రీడిజైన్ల పేరుతో ప్రాజెక్టులను మార్చారని, సీతారామ ప్రాజెక్టును కూడా తమ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకున్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మారెళ్లపాడు ప్రాజెక్టును పూర్తి చేశామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

తమది చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వమని పొంగులేటి అన్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డుల ఊసే ఎత్తలేదని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించామని తెలిపారు.

రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేశామని, మహిళలకు రూ.72 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు.

అసెంబ్లీ దళిత స్పీకర్ తల్లి పట్ల బీఆర్ఎస్ నేతలు అహంకారపూరిత భాష ఉపయోగించడం బాధాకరమని మంత్రి విమర్శించారు. అర్హులైన వారందరికీ మూడో, నాలుగో విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



# విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## హుస్నాబాద్ శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ

హైదరాబాద్ సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య )

విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం హుస్నాబాద్ శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన మంత్రి కళాశాల, వసతి గృహాల్లోని సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులు తెలిపిన సమస్యలను స్వయంగా నమోదు చేసుకున్న మంత్రి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాల్లో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. సిబ్బందిలో ఒకరు ప్రతిరోజూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి భోజనం, వసతులపై వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశించారు.

బాలుర వసతి గృహంలోని మరుగుదొడ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు, మంచి ఆహారం, రవాణా సౌకర్యాలు కల్పించడం తన బాధ్యత అన్నారు. బస్సు, రవాణా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రంథాలయ సమస్యను పరిష్కరించేందుకు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి చొరవ తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు క్రీడా సామగ్రి అందిస్తామని, సమీపంలోని స్టేడియాన్ని వినియోగించుకుని క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.

విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు, సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యాపకులకు మంత్రి సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, వ్యక్తిగత క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, శాంతిభద్రతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

కళాశాలలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందిస్తామని మంత్రి ప్రకటించారు. సైకిళ్లు లేని విద్యార్థులకు సైకిళ్లు అందించే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రాంగణ నియామకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల రిటైర్డ్ ప్రొఫెసర్లతో ప్రేరణాత్మక తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

విద్యార్థులకు మంత్రి సూచనలు

తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో విద్యార్థులను ఉన్నత విద్య కోసం కళాశాలకు పంపించారని మంత్రి గుర్తుచేశారు. విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులకు మంచి ఆహారం, వసతి, రవాణా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, నాణ్యమైన బోధన అందించడం అధ్యాపకుల బాధ్యత అని, కష్టపడి చదివి జీవితంలో ఎదగడం విద్యార్థుల బాధ్యత అని పేర్కొన్నారు.

తాను 1987లో డిగ్రీ కళాశాల అధ్యక్షుడిగా ఎన్నికై విద్యార్థి సంఘం నాయకుడిగా ప్రజా జీవితాన్ని ప్రారంభించానని పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల, వసతి గృహ భవనాలకు ఏడాది కాలంలోనే శంకుస్థాపన చేశామని, విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి, రిజిస్ట్రార్, అధ్యాపకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ముంగిటకే 'మీ సేవ' సేవలు

## మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో డోర్ డెలివరీ సేవలకు శ్రీకారం

హైదరాబాద్ సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య )

ప్రజలకు ప్రభుత్వ పౌర సేవలను మరింత చేరువ చేసేందుకు 'మీ సేవ' డోర్ డెలివరీ సేవలు ప్రారంభమయ్యాయి. మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో బుధవారం ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు.



ప్రజలు 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా లేదా మీ సేవ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి. బుకింగ్ పూర్తయిన అనంతరం మీ సేవ ఎగ్జిక్యూటివ్ నేరుగా దరఖాస్తుదారుల ఇంటి వద్దకు చేరుకుని సేవలను అందిస్తారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఈసీ కాపీలు, పోలీసు శాఖకు సంబంధించిన సేవలు, ఐజీఆర్ఎస్ రిజిస్ట్రేషన్లతో పాటు మీ సేవ ద్వారా అందించే ముఖ్యమైన పౌర సేవలను ఇంటి వద్దనే పొందే అవకాశం కల్పించారు.

ఈ సేవల నిర్వహణ కోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు, గ్రామస్థాయి పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక శిక్షణ అందించారు. తొలి దశలో క్యూర్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టుగా డోర్ డెలివరీ సేవలను అమలు చేయనున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఈ సేవలను విస్తరించనున్నారు.

# మాతృ మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు

**- హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్యం అందించాలి:**

**- ఇంచార్జి కలెక్టర్ భాస్కర్‌రావు**




**భువనగిరి టౌన్ ,సెప్టెంబర్ 23 , వార్త వేదిక సూర్య :**జిల్లాలో మాతృ మరణాలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ (ఞూవీణ=జ) సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 2026--27 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఇప్పటివరకు నమోదైన రెండు మాతృ మరణాలపై స్పెషలిస్ట్ వైద్యుల బృందంతో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృ మరణాలు సంభవించడం బాధాకరమని, ముఖ్యంగా నివారించదగిన మరణాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమీక్షలో రూపొందించిన మినిట్స్ ఆఫ్ ది మీటింగ్‌ను జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు పంపించి, అందులో సూచించిన చర్యలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేసి మాతృ మరణాల నివారణకు కృషి చేయాలని సూచించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మనోహర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులను ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైన వైద్య సేవలతో పాటు సకాలంలో రిఫరల్ సేవలు అందించాలని సూచించారు. గర్భిణి నమోదు చేసినప్పటి నుంచి ప్రతి ూచీజ చెకప్, వైద్య చరిత్ర, రక్తం, మూత్ర పరీక్షలు, స్కానింగ్, హైరిస్క్ ప్రెగ్నెన్సీ వివరాలను వీజూ కార్డులో పూర్తిగా నమోదు చేయాలని ఆదేశించారు. ూచీవీలు, ఆశా కార్యకర్తలు, క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది సమన్వయంతో హైరిస్క్ గర్భిణులను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రమాదకర గర్భధారణలను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సేవలు అందిస్తే మాతృ మరణాలను నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో ఇఔూ శ్రీనివాస్, డిప్యూటీ జజుూ సూర్యశ్రీరావు, ఇజుూ సుమన్ కళ్యాణ్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (వీజ౧) శ్రీలక్ష్మి, గైనకాలజిస్ట్ డా. సయ్యద్ అబిద్ అలీ, అనస్థీషియాలజిస్ట్ డా. వీణ, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం. సాయి రమణి, జనరల్ మెడిసిన్ డా. ఉమా మహేశ్వరి, సంబంధిత ౹ాంజల వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మాతృ మరణాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## వినాయక నిమజ్జనం లో ఘర్షణ 18 మంది మీద కేసు నమోదు

**వలిగొండ: సెప్టెంబర్ 23 ( వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండలం అరూరు గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా స్నేహ యూత్ మరియు ఫ్రెండ్స్ యూత్ సభ్యుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనపై వలిగొండ పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలకు చెందిన 18 మందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభయాత్ర కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎవరైనా వ్యక్తులు నిమజ్జనం సందర్భంగా గొడవలు, ఘర్షణలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు సంయమనం పాటించి, వినాయక నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని పోలీసులు సూచించారు.

## మోత్కూరులో ఘనంగా శోభాయాత్ర





**మోత్కూరు, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ):** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో భక్తులు, ప్రజలు పూజలు నిర్వహించి, బుధవారం వినాయకులను స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.. ఈ నిమజ్జనం చేసే క్రమంలో మున్సిపల్, రెవిన్యూ, సంబంధిత అధికారులు దగ్గరుండి క్రేన్ సహకారంతో వివిధ వినాయకులను నిమజ్జనం చేశారు. దాచారంలో...... మండలంలోని దాచారం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బుధవారం వినాయకున్ని విన్నుతంగా ఎడ్ల బండి పై ఊరేగింపుగా తీసుకెళ్లి స్థానిక రామసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. ( రాష్ట్రంలో ప్రతి చోట వినాయకులను ట్రాక్టర్లతో నిమజ్జనం చేస్తుండగా ఇక్కడ మాత్రం విన్నుతంగా జరగడం మండల ప్రజలను ఆలోచింపజేస్తున్న చిత్రం. )

## గ్రామాల్లో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

**- 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**- ఆసుపత్రి పనులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు**

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**




**తుంగతుర్తి, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఇటీవల చిరు జల్లులు కురవడంతో విషజ్వరాలు, సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. వైద్యాధికారులు సిబ్బందితో గ్రామాల్లో నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజుకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ముందుగా నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రి పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. గత ప్రభుత్వం ఈ ప్రాంత పేద ప్రజలకు కార్పొరేటు వైద్యానికి ధీటుగా ప్రభుత్వ వైద్యం అందాలనే సదుద్దేశంతో ఆస్పత్రిని మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గోపగాని రమేష్, గోపాగాని వెంకన్న, బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్ ఉప్పుల నాగామల్లు. గుడిపాటి వీరయ్య, గడ్డం సోమేశ్, మల్లెపాక ముత్తయ్య, పాలడుగు జలంధర్. మల్లెపాక యాదగిరి, కొల్లూరి మహేందర్, లాకావత్ సోమన్న, దారవాత్ హేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డెత్ బెనిఫిట్ రూ.25 లక్షలకు పెంచాలి

**రామన్నపేట కోర్టు వద్ద న్యాయవాదుల నిరసన**



**రామన్నపేట, సెప్టెంబర్ 23.(వార్తా వేదిక సూర్య) :** న్యాయవాదుల సంక్షేమ సమస్యలను పరిష్కరించాలని, ప్రస్తుతం అమలులో ఉన్న డెత్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ రామన్నపేట కోర్టు వద్ద బుధవారం న్యాయవాదులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జాతీయ కౌన్సిల్ పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి. మజీద్, ఏఐఎల్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. న్యాయవాది మరణించిన సందర్భంలో కుటుంబానికి అందించే డెత్ బెనిఫిట్‌ను రూ.25 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదులకు రూ.5 లక్షల వరకు వైద్య సహాయం అందించాలని, జూనియర్ న్యాయవాదులకు ఐదేళ్లపాటు నెలకు రూ.10 వేల చొప్పున స్టైపెండ్ ఇవ్వాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయవాదుల సంక్షేమ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదుల వృత్తిలో ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్యపరమైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎల్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, నోముల స్వామి, తాటిపాముల కిరణ్‌కుమార్, శంకర్, అంకం నరేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## మేకల దొంగల ముఠా అరెస్ట్



**రామన్నపేట, సెప్టెంబర్ 23: (వార్తా వేదిక సూర్య)**రామన్నపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మేకల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిదానపల్లి గ్రామంలో ఈ నెల 20న రాత్రి జరిగిన మేకల దొంగతనం కేసు దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిదానపల్లి లో మేకల దొంగతనం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం జనంపల్లి క్రాస్‌రోడ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా, మేకల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైనట్లు తెలిపారు. వారి వద్ద నుంచి లిరూ.10 వేల నగదు, ఒక మొబైల్‌ఫోన్‌తో పాటు దొంగతనాలకు ఉపయోగించిన స్విఫ్ట్ కారు (ఏపీ 09 బీక్యూ 3128)లిను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలోనూ పలు దొంగతనం కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైందని పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు రామన్నపేట పోలీస్‌స్టేషన్ అధికారులు వెల్లడించారు.

## లింగ సమానత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యం

**- సామాజిక మార్పుకు యువతే ప్రధాన శక్తులు: 'నీడ్స్' సంస్థ అధ్యక్షుడు శ్రీశైలం**



**యాదాద్రి భువనగిరి /వార్త వేదిక సూర్య :-**లింగ సమానత్వం సాధించడం ద్వారానే యువత సమగ్ర అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి సాధ్యమవుతుందని 'నీడ్స్' (మంచి పరిసరాలు విద్యా అభివృద్ధి సంస్థ) అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం అన్నారు. బోస్కో సేవా సంస్థ, విలీడ్ సహకారంతో బుధవారం ఆత్మకూర్ (ఎం) మండలంలోని తిమ్మాపురం గ్రామంలో లింగ సమానత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, యువత అభివృద్ధి అనే అంశాలపై యువతీయువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత కేవలం రేపటి పౌరులు మాత్రమే కాదని, సమాజంలో మార్పును తీసుకువచ్చే ప్రధాన శక్తులని కొనియాడారు. ప్రస్తుత రోజుల్లో యువతులు సైతం విద్యా, ఉద్యోగ రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం ఆర్కెల శిరీష మాట్లాడుతూ.. ఇంటి పనుల్లో ఆడ, మగ (భార్య/భర్త) అనే వివక్ష ఉండకూడదని, ఇరువురు సమానంగా పనులు పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 23,వార్త వేదిక సూర్య:** బంజారాహిల్స్‌లో పోషకాహార వారోత్సవాల కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజానికి మంచి పోషకాహారమే పునాది అని అన్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు సమతుల్య ఆహారం తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పండ్లు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసంలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని, పిల్లలకు సరైన సమయంలో సరైన పోషకాహారం అందించడం తల్లిదండ్రులతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది సేవలను అభినందించారు. ప్రతి కుటుంబంలో పోషకాహారంపై అవగాహన పెరగాలిసీడీపీఓ యామిని మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందేలా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై తల్లిదండ్రులకు నిరంతరం అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పోషకాహార ప్రాధాన్యతను ప్రతి కుటుంబానికి వివరించాలని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు అందించాలని పేర్కొన్నారు. పోషకాహారంపై అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన తరాన్ని నిర్మించవచ్చని యామిని అన్నారు. "పోషకాహారం ప్రతి ఇంటి హక్కు--ఆరోగ్యకరమైన సమాజం మనందరి లక్ష్యం" అనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి తీసుకెళ్లాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, వార్డు సభ్యురాలు బానోత్ జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల నిప్పురవ్వతో ఇల్లు దగ్ధం.. భారీగా ఆస్తి నష్టం!

**- వినాయక నిమజ్జనం ఊరేగింపులో ఘటన..**

**రూ.5--6 లక్షల నగదు సహా విలువైన వస్తువులు బూడిద**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 23 ,వార్త వేదిక సూర్య :**భువనగిరి పట్టణంలో వినాయక నిమజ్జనం ఊరేగింపు సందర్భంగా జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. టపాసుల నుంచి ఎగిరిన నిప్పురవ్వ ఇంటి వెంటిలేటర్ ద్వారా లోపలికి వెళ్లడంతో మంటలు చెలరేగినట్లు బాధితులు తెలిపారు. ఈ ఘటనలో ప్రాణనష్టం తప్పినప్పటికీ భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు పేర్కొన్నారు. బాధితుల వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున సుమారు 4.30 గంటల సమయంలో వినాయక నిమజ్జనం ఊరేగింపు ఇంటి ముందు నుంచి వెళ్తుండగా భారీగా టపాసులు కాల్చారు. ఈ క్రమంలో టపాసుల నుంచి ఎగిరిన నిప్పురవ్వ ఇంటి వెంటిలేటర్ ద్వారా వెనుక గదిలో పడటంతో మంటలు అంటుకున్నాయని బాధితుడు షర్ఫుద్దీన్ తెలిపారు. మంటలు, పొగ బయటకు రావడంతో కుటుంబ సభ్యులు అప్రమత్తమై గ్యాస్ సిలిండర్లతో పాటు కొన్ని వస్తువులను బయటకు తీసుకొచ్చారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు. అయితే ఇంట్లోని ఫర్నిచర్, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, వాటర్ డిస్పెన్సర్, అల్మారాలు, లైట్లు, ఫ్యాన్లు తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయినట్లు చెప్పారు. ఇంటి నిర్మాణ పనుల కోసం ఉంచిన సుమారు రూ.5 నుంచి రూ.6 లక్షల నగదు కూడా మంటల్లో కాలిపోయిందని బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమైంది. ఇటీవల జరిగిన తమ్ముడి వివాహానికి సంబంధించిన కట్నకానుకలు, సర్టిఫికెట్లు, ఆస్తి పత్రాలు, ఇతర ముఖ్యమైన డాక్యుమెంట్లు సైతం దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు.

**ఫైర్ సిబ్బంది ఆలస్యంపై బాధితుల ఆరోపణ**

అగ్ని ప్రమాదంపై సమాచారం అందించిన అనంతరం ఫైర్ సిబ్బంది ఆలస్యంగా చేరుకున్నారని బాధితులు ఆరోపించారు. వచ్చిన ఫైర్ ఇంజిన్‌లో నీరు సరిపోకపోవడంతో మరో వాహనాన్ని రప్పించాల్సి వచ్చిందని తెలిపారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకునే సమయానికి ఇల్లు దాదాపు పూర్తిగా దగ్ధమైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన భారీ ఆస్తి నష్టాన్ని ప్రభుత్వం పరిశీలించి ఆర్థిక సహాయం అందించాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేసింది. భవిష్యత్‌లో వినాయక నిమజ్జనం ఊరేగింపుల్లో టపాసుల కారణంగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా కఠినమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరింది.

## భూ రీసర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

**- అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి**



**తుంగతుర్తి, సెప్టెంబరు 23 (వార్త వేదిక సూర్య):**భూ రీసర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి అన్నారు. బుధవారం అడ్డ గూడూరు మండలంలోని జానకీపురంలో జరుగుతున్న రీ సర్వేను అయన పరిశీలించారు. అయన వెంట తహసీల్దార్ శేషగిరి రావు, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపాల నగరంలో వైభవంగా గణనాధుని నిమజ్జనం



**రామన్నపేట: సెప్టెంబర్ 23 ( వార్తావేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరంలో గణేష్ నిమజ్జమాని వైభవంగా నిర్వహించారు. నిమజ్జనం కార్యక్రమంలో నిర్వహించిన వేలంపాటలో గణనాథుని లడ్డు బందెల క్రిస్టఫర్ దంపతులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతురాజు సుధాకర్, బందెల క్రిస్టఫర్, భూతం కుమార్, సంభోగు బాలస్వామి, కమిటీ సభ్యులు భూతం గణేష్, పోతురాజు నరసింహ, సంభోగు స్వామి, కోలుకులపల్లి ప్రశాంత్, భూతం బాలస్వామి కోలుకలపల్లి బాలరాజు, బొప్పని నగేష్, భూతం శ్రీకాంత్, కుల పెద్దలు,యువకులు, మహిళలు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు



**అడ్డగూడూర్, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం పరిధిలోని ధర్మారం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో గణేశుని నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మాజీ ఉప సర్పంచ్ కప్పల వెంకన్న మంగమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులను పూర్తిచేసుకుని బుధవారం రోజున గణేష్ నిమజ్జనం నానికి సిద్ధమయ్యారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీను, బాల్నే కొమురయ్య, బాల్నే చిన్న బిక్షం, దాసరి ఈశ్వర్, బండి బాలరాజు, హరీష్, బాల్నే కృష్ణ ప్రసాద్, కత్తుల అమూల్, వంశి, నాని, పండు, ముఖేష్, జ్యోతి ,స్వరూప ,శోభ, యాదమ్మ ,ఐలమ్మ, భద్రమ్మ, మంగమ్మ, మౌనిక, అంజమ్మ, యశోద, కవిత, మహేశ్వరి గణేష్ ని శోభయాత్రలో తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 126 || గురువారం సెప్టెంబర్, 24, 2026 ||



# యాదాద్రి భువనగిరి

# పారిశుద్ధ్య కార్మికులకు యునాని వైద్యం

**- చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్**





**చౌటుప్పల్ సెప్టెంబర్ 23 వార్తా వేదిక సూర్య** 11వ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా బుధవారం చౌటుప్పల్ పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన పారిశుధ్య కార్మికులకు ఉచిత యునాని వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి పార్శ్వ ప్రభావాలు (సైడ్ ఎఫెక్ట్స్) లేని పురాతన వైద్య విధానాలలో యునాని అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఈ వైద్య విధానాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లడంతో పాటు పారిశుధ్య కార్మికులకు అందుబాటులో ఉంచేందుకు ఈ ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోం —రు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఇట్టి చికిత్స సేవలను అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోజ్ మేరీ, వార్డు కౌన్సిలర్లు బద్రి గాలయ్య, పాక చిరంజీవి, ఊదరి యాదయ్య, నాయకులు చింతల సాయిలు, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, నేచురోపతి ఫార్మసిస్ట్ అశ్విని, యోగ ఇన్సపెక్టర్లు ఝాన్సీ, సాత్విక్, హోమియోపతి ఫార్మసిస్ట్ సరితతో పాటు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, జవాన్, కూరగాయల వ్యాపారులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేతాజీ యూత్ అసోసియేషన్, అన్నదానం





**చౌటుప్పల్ సెప్టెంబర్ 23 వార్తా వేదిక సూర్య** :చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేశ నవరాత్రోత్సవాలో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ గారు,కో ఆప్షన్ సభ్యులు సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ 16 వ వార్డు కౌన్సిలర్ బత్తుల దాసు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ నేతాజీ యూత్ సభ్యులు మండలోజు శ్రీధర్ చారి,జిట్టగోని గణేష్,కొయ్యడ నర్సింహ,చెరకు రాకేష్,జొర్రిగల ఎల్లేష్,సందగల్ల పవన్ గౌడ్,బొల్లేపల్లి సాయి,బొల్లేపల్లి శివ,కాసాని శివ సాయి,సందగళ్ళ గణేష్ ,దాసోజు రాము చారి,బాలగోని మహేష్,బాలగోని నరేష్,జొర్రిగల జ్ఞానేశ్వర్ ,యజ్ఞమా చారి ,సందగళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**మోత్కూరు, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య );** మోత్కూరు పట్టణంలోని పెద్ద చెరువు వద్ద గణేశ విగ్రహాల నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకారెడ్డి బుధవారం పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, వాహనాల రాకపోకలు, విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లను మున్సిపల్ కమీషనర్,తహశీల్దార్ అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.జ్యోతి, మున్సిపల్ కమీషనర్ గోలుకొండ నర్సయ్య, ఫైర్ స్టేషన్ ఎస్సై భీముడు,ఆర్ ఐ.సుమన్, ఏ.ఎస్.ఐ వెంకన్న సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ రీసర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్



**మోత్కూరు, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వేను బుధవారం సందర్శించి జిల్లా రెవెన్యూ అదనపుకలెక్టర్ కె. వెంకారెడ్డి పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. రీసర్వే పనుల పురోగతిని సంబంధిత త తహశీల్దార్ పి.జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. భూముల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్.ఐ. సుమన్ ,సర్వే సర్వేయర్ ఎండిఖాజా రైతులు ఉన్నారు.

# శాస్త్రీయ పద్ధతులను రైతులు పాటించాలి

**- విత్తన ధ్రువీకరణ శాస్త్రవేత్తలు. బిబిశ్రీధర్ శివకుమార్**



**మోత్కూరు, సెప్టెంబర్ 23 ( వార్త వేదిక సూర్య ):** విత్తనోత్పత్తిలో రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించాలని విత్తన ధ్రువీకరణ శాఖ భువనగిరి శాస్త్రవేత్తలు శ్రీధర్, శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని అనాజిపురం రైతువేదికలో వరిలో విత్తనోత్పత్తి మెలకువలపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో విత్తనోత్పత్తి అనువైన రకాల ఎంపిక,నాణ్యమైన విత్తన వినియోగం,విత్తనోత్పత్తి సమయంలో పాటించాల్సిన మెలకువలు,పంటలో కల్తీ నివారణ,విత్తన ధ్రువీకరణ ప్రక్రియ,నాణ్యమైన విత్తనోత్పత్తి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై వివరించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా విత్తనాన్ని ఉత్పత్తిచేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ సందర్భంగా రైతులు విత్తనోత్పత్తికి సంబంధించిన పలు అంశాలపై శాస్త్రవేత్తలను ప్రశ్నించి తమ సందేహాలను నివృతి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈఓ కొనతం వరలక్ష్మి, డిపిడి ఆత్మ దేవ్ సింగ్, ఆలేరు ఏ డి ఏ కే నిర్మల, మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి, ఏఈఓ లు ఆర్. సింహ ప్రసాద్, జి సోమప్ప, పిఏసిఎస్ డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, అనాజిపురం ఉప సర్పంచ్ గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్**



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 23,వార్త వేదిక సూర్య** :వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. నిమజ్జనాలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ స్వూ బుధవారం యాదాద్రి, భువనగిరి డివిజన్ల పరిధిలోని పలు నిమజ్జన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలేరు గోదుమకుంట, యాదగిరిగుట్ట నల్ల చెరువు, రాగిర్ చెరువు, బీబీనగర్ చెరువు, భువనగిరి చెరువు తదితర ప్రాంతాలను సందర్శించిన ఎస్పీ.. భద్రత, బారికేడింగ్, లైటింగ్, ఇతర మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అవసరమైన మేరకు పోలీసు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శోభాయాత్రల సమయంలో అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని, పోలీసులకు సహకరించాలని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ప్రజలను కోరారు. "ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన ప్రాధాన్యత. ప్రతి ఒక్కరి సహకారంతో వినాయక నిమజ్జనాలను ప్రశాంతంగా నిర్వహిద్దాం" అని ఆయన తెలిపారు.

ఎస్పీ పర్యటనలో డీఎస్పీలు శ్రీనివాస్ నాయుడు, రవీందర్, ప్రభాకర్ రెడ్డితో పాటు సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మోటకొండూర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం



**మోటకొండూర్/వార్త వేదిక సూర్య :-** మోటకొండూర్ లో గణేష్ నిమజ్జన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి.

స్థానిక గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యువకులు, చిన్నారులు, పెద్దలు కలిసి గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, గణేషుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఎడ్లబండిపై గణనాథుని శోభాయాత్ర

**- రాకింగ్ డాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం**







**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలో రాకింగ్ డాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయాత్రను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండిపై గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మేళతాళాలు, నృత్యాలతో సాగిన శోభాయాత్రలో యువత, చిన్నారులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణనాథుని నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం గణనాథుడిని నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# అరూరు వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన వాకిటి



**వలిగొండ సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి వలిగొండ మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ యూత్ కు 5 వేల రూపాయల చందాను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు జాడ నవీన్, ఆవుల స్వామి, వార్డ్ సభ్యులు క్యాదరి మనిషా నరేష్, బి రాజు, మాజీ వార్డు సభ్యులు బత్తిని నగేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఎర్ర సాయి చిలకమర్రి నరసింహ చారి, శ్రీనివాస్, తుమ్మల మురళి, ఆముద శ్రావణ్, క్యాదరి రాజు, బత్తిని సతీష్, ఆముద సాయిబాబా, చిలకమర్రి నరసింహ చారి, కొడితల లక్ష్మయ్య, బుర్ర శ్రీకర్, బత్తిని కర్ణ గౌడ్, జాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

**మోత్కూరు, సెప్టెంబర్ 23 (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) లో ఉమెన్ హెడ్ కుక్ (1) ఉమెన్ వాచ్ మెన్ (1) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి తంగళ్లపల్లి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాచ్ మెన్ ఉమెన్ పోస్ట్ కు పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు సెక్యూరిటీ ఏజెన్సీలో శిక్షణ పొందిన వారై ఉండాలని. హెడ్ కుక్ పోస్టు కూడా పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు పూర్తిస్థాయిలో వంట చేసి వచ్చి ఉండాలన్నారు. 18 నుంచి 45 కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను ఈ నెల 24 ఉదయం 10:30 నుండి 26 సాయంత్రం 5గంటల వరకు స్థానిక ఎం.ఆర్.సి. కార్యాలయంలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సెలక్షన్ చేయుటకు కన్వీనర్ గా మండల విద్యాశాఖాధికారి సభ్యులుగా తహశీల్దార్,ఎంపీడీవో త్రీమెన్ కమిటీ ఆధ్వర్యంలో సెలక్షన్స్ ఉంటాయని పేర్కొన్నారు.

# ఆరోగ్యకరమైన బాల్యం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనమ్మ**



**రామన్నపేట, సెప్టెంబర్ 23, ( వార్తా వేదిక సూర్య ):** రామన్నపేట మండలం కక్కిరేణి ఆరోగ్యకరమైన బాల్యం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనమ్మ సూచించారు. బుధవారం రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పోషకాహారం, దాని పోషక విలువలు, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పదార్థాల వినియోగంపై గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనమ్మ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాలు కేవలం పిల్లలకు ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, పిల్లల ఆరోగ్యానికి పునాది వేసే వేదికలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తొలి అడుగుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. "ఒక్కరోజు పోషకాహారం కాదు… ప్రతిరోజూ సరైన పోషణే ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బలం" అని తెలిపారు. ప్రతి కుటుంబం పోషణపై అవగాహన పెంచుకుని, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కేతమ్మ, అంగన్వాడీ టీచర్లు వీ. ఉమ, పీ. సుధ, సీహెచ్. యశోద,టి. మల్లిక, ఆశా కార్యకర్తలు కవిత, సూర్యకళ, సామాజిక కార్యకర్త వేముల సైదులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**